ప్రకటనల కోసం సంప్రదించగలరు.
తొలివెలుగు జాతీయపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 9491134365

TGTEL/26/A6221

# తొలివెలుగు

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం.. జాతీయపత్రిక

TOLE VELUGGU JATIYAPATRIKA

విలేకరులు కావలెను
తొలివెలుగు జాతీయపత్రికలో పనిచేయుటకు జిల్లాల మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతుంది.
సంప్రదించాల్సిన చిరునామా..
సెల్ : 9491134365

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 01 | సంచిక : 51 | గురువారం | 17 సెప్టెంబర్ 2026 | ఎడిటర్: యంజాల ప్రవీణ్ | పేజీలు: 08 | వెల: రూ.2/- |
|---|---|---|---|---|---|---|---|
| Yadadri Bhuvanagiri | Volume:01 | Issue:51 | Thursday | 17 September 2026 | Editor:Yamjala praveen | Pages:08 | Cost:2/- |

# పొరపాట్లు జరిగాయి.. పరిష్కరిస్తాం

- అసెంబ్లీలో 22ఏపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి
- 12 రకాల అంశాలను ప్రభుత్వం గుర్తించింది
- యూఎల్‌సీ భూముల క్రమబద్ధీకరణకు త్వరలో పాలసీ
- అధీకృత లేఅవుట్లలోని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు కొత్త పథకం
- సింగరేణి బొగ్గు గని ప్రాంతాల్లో దరఖాస్తులకు జిల్లా స్థాయిలో కమిటీ
- వివిధ జీవోల కింద ఉన్న దరఖాస్తులకు త్వరలో పరిష్కారం
- ఇందిరమ్మ పథకంలో నిర్మించిన ఇళ్ల విక్రయానికి ఐదేళ్ల సీలింగ్
- ప్రైవేటు పట్టా భూముల్లో నాలా సమస్యతో నిలిచిన వాటికి రిలీఫ్
- త్వరలో ప్రభుత్వ భూముల్లోని ఆక్రమణలు, లేఅవుట్ల క్రమబద్ధీకరణ



హైదరాబాద్: నిషేధిత భూముల సమస్యలను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. 22ఏ జాబితాలో చేర్చిన వివరాల్లో పొరపాట్లు జరిగాయని చెప్పారు. వాటిని పూర్తిగా సవరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం శాసనసభలో 22ఏపై చర్చలో భాగంగా ఆయన ఈ విషయాలు వెల్లడించారు. '22ఏ కింద మొత్తం 1.02 కోట్ల ఎకరాలకు పైగా భూమి ఉంది. ఇందులో సింహభాగం అటవీ, అసైన్డ్, ఇతర ప్రభుత్వ భూములే. వీటిని నిషేధిత జాబితా నుంచి తొలగించలేం. వాటిని తొలగించాలని కేసీఆర్, హరీశ్‌రావు లేఖ మీద రాసి ఇవ్వాలి. అప్పుడు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఆగస్టు 30, 2026 నాటికి 22ఏ జాబితాలో 1,02,05,250 ఎకరాలు ఉండగా, అందులో ప్రైవేట్ భూమి 3,73,980 ఎకరాలే. 22ఏలో ఉన్న మొత్తం విస్తీర్ణాన్ని ప్రైవేట్ పట్టా భూమిగా చూపడం సరికాదు. టీజీఐఐసీ, ఇతర భూములపై వచ్చేసారి బడ్జెట్ సెషన్‌లో వివరాలు బయటపెడతా. ఇప్పుడు కేవలం రెవెన్యూలో ధరణిలో పార్ట్--1 వివరాలు మాత్రమే బయటపెట్టా. సభలో వారుండాలి.. వారి ఎదురుగా నేనే మాట్లాడతా.. నా కళ్లలోకి చూడడానికి కూడా ధైర్యం రావొద్దు.. చూడాలంటే కూడా చేసిన దొంగతనాలకు ముక్కును నేలకు రాసి క్షమాపణ చెప్పాల్సిన పరిస్థితి ప్రత్యక్షంగా తీసుకువస్తా. నిజాం సర్కార్ ఇచ్చినదాన్ని పూర్తిగా లూటీ చేశారు.. జమీన్దార్, జాగిర్దార్‌లను లూటీ చేశారు. నిజాం పేదలు, దళితులు, ఆదివాసులు, మైనారిటీలకు దక్కాల్సిన భూములను ఒకే కుటుంబం దోపిడీ చేసింది. వాటిని తొలగించాలని కోరుకునేవారు లిఖితపూర్వకంగా తెలియజేస్తే ప్రభుత్వం

(మిగతా 2వ పేజీలో)



# 2028 ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ

- దామాషా పెంపుతో డీలిమిటేషన్‌కు మద్దతు
- దక్షిణాది ప్రాతినిధ్యంపై కేటీఆర్ వ్యాఖ్య
- ఏఐపై ఆందోళనలు సహజమే.. స్వీకరించాలి
- తెలంగాణ అభివృద్ధిని వివరించిన భారాస నేత
- జిందాల్ వర్సిటీలో విద్యార్థులతో ముఖాముఖి

2లో

## అక్టోబర్ 10 నుంచి దసరా సెలవులు




- 1 నుంచి 9 వరకు సమ్మేటివ్-1 పరీక్షలు
- 1 నుంచి 10వ తరగతి వరకు పరీక్షలు
- అక్టోబర్ 10 నుంచి 22 వరకు సెలవులు
- తరగతుల వారీగా వేర్వేరు పరీక్షల సమయాలు
- 10వ తరగతి పరీక్షలు ఉదయం 9.15 గంటల నుంచి
- విద్యార్థులు, ఉపాధ్యాయులు సన్నద్ధం కావాలని సూచన

## ఒక్క గజం భూమి ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికే అప్పగిస్తా

రేవంత్ ఆరోపణలకు కవిత కౌంటర్

- గుంపు మేస్త్రీ, గుంటనక్క కలిసే ఉన్నారని కవిత విమర్శ
- ముఖ్యమంత్రిపై తమకు నమ్మకం లేదని వ్యాఖ్య



## కన్నడ లెజెండ్ అనంత్ నాగ్‌కు 'దాదాసాహెబ్ ఫాల్కే' పురస్కారం

- భారతీయ సినిమాకు చేసిన సేవలకుగాను ఈ పురస్కారం
- సెప్టెంబర్ 22న గుజరాత్‌లో అవార్డు ప్రదానం
- అనంత్ నాగ్‌ను అభినందించిన ప్రధాని నరేంద్ర మోదీ
- 300కి పైగా చిత్రాలు, 'మాల్గుడి డేస్'తో దేశవ్యాప్త గుర్తింపు





## భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధం

- మా ఆస్తులు.. మీ కుటుంబ ఆస్తులపైనా విచారణ జరిపించండి
- ధరణి, భూభారతిలో లావాదేవీలపైనా దర్యాప్తు చేయాలి
- 22ఏ తప్పిదానికి బాధ్యులపై చర్యలేవీ?
- సామాన్యుల భూములకూ అదే తరహాలో ఊరట ఇవ్వాలి
- సస్పెన్షన్ ఎత్తేస్తే ఆధారాలతో సభకు..
- ప్రభుత్వం కాలపరిమితితో పరిష్కారం ప్రకటించాలి

హైదరాబాద్: తనతో పాటు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఇతర పార్టీ నేతలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలను నిరూపించాలని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు సవాల్ విసిరారు. తమ ఆస్తులు, ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులతో పాటు 2020 నుంచి ఇప్పటివరకు ధరణి, భూభారతిలో జరిగిన భూ లావాదేవీలపై హైకోర్టు లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అదే విధంగా ముఖ్యమంత్రి కూడా సిద్ధమా అని

(మిగతా 2వ పేజీలో)

# లక్ష్యాలు చేరకపోతే ఈ సమావేశాలెందుకు?



- 236వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశం
- అన్ని వర్గాలను బలోపేతం చేసేలా రుణాలు అందించాలని బ్యాంకర్లకు చంద్రబాబు సూచన
- రుణాల మంజూరులో కొన్ని బ్యాంకులు వెనుకబడటంపై సీఎం అసంతృప్తి
- రుణాల చెల్లింపులో ఎస్హెచ్‌జీ మహిళలు దేశంలోనే నంబర్-1 అని ప్రశంస
- పీఎం సూర్యఘర్ పథకానికి పెద్దఎత్తున రుణాలు ఇవ్వాలని విజ్ఞప్తి
- కౌలు రైతులకు రుణసాయం పెంచాలని బ్యాంకులకు దిశానిర్దేశం

రాష్ట్రంలోని అన్ని రంగాలను, వర్గాలను బలోపేతం చేసేలా రుణాలను అందించాలని, లక్ష్యాలను చేరుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్యాంకర్లకు పిలుపునిచ్చారు. అమరావతిలో బుధవారం జరిగిన 236వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశంలో ఆయన పాల్గొని, వివిధ అంశాలపై అధికారులకు, బ్యాంకర్లకు కీలక దిశానిర్దేశం చేశారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోలేనప్పుడు ఇలాంటి సమావేశాలు నిర్వహించి ప్రయోజనం ఏముంటుందని ఆయన సూటిగా ప్రశ్నించారు.

## 'మరి హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?'.. పొంగులేటి

- అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై ప్రశ్నలు
- పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై నకిలీ ఎన్‌ఓసీ ఆరోపణ
- గంగుల కమలాకర్ భూములపైనా మంత్రి వ్యాఖ్యలు
- 22ఏలో నాలుగు లక్షల ఎకరాలే పట్టా భూములని వెల్లడి
- 47,440 ఎకరాలు తగ్గించినట్లు ప్రభుత్వం వెల్లడి



హైదరాబాద్: మాజీ మంత్రి హరీశ్‌రావుపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు ఏ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా అది తప్పేనని, అలాంటప్పుడు హరీశ్‌రావు మామ భూముల విషయంలో రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని

(మిగతా 2వ పేజీలో)



## భూ కబ్జాలపై కాంగ్రెస్-భారాసకు చీకటి ఒప్పందం!

- భూదందాలపై భాజపా ఆధ్వర్యంలో దండయాత్ర
- కబ్జా చేసిన భూముల్లో పేదలకు స్థలాలు
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్: 'ధరణి' పేరుతో గత భారాస ప్రభుత్వ హయాంలో భూములను ఇష్టారాజ్యంగా పంచుకుని

(మిగతా 2వ పేజీలో)



## 'ఓటుకు నోటు'పై సుప్రీంలో కీలక వాదనలు

- 2015 నాటి కేసుకు అప్పటి చట్టమే వర్తిస్తుంది
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్యేది ఓటరు పాత్రే
- ఏసీబీ దర్యాప్తులో నిబంధనలు పాటించలేదని వాదన
- ఎమ్మెల్యే అధికారిక విధిలో భాగం కాని ఓటింగ్
- రాష్ట్ర ప్రభుత్వ వాదనల కోసం 30కి విచారణ వాయిదా

న్యూఢిల్లీ: దాదాపు దశాబ్దం క్రితం తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 'ఓటుకు నోటు' కేసు విచారణ సుప్రీంకోర్టులో కీలక దశకు చేరుకుంది. ఈ కేసులో తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య తదితరులు దాఖలు చేసిన పిటిషన్లపై బుధవారం త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహన్‌లతో కూడిన ధర్మాసనం వాదనలు విన్నది. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా హాజరై

(మిగతా 2వ పేజీలో)

# పొరపాట్లు జరిగాయి.. పరిష్కరిస్తాం



నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఆగస్టు 30, 2026 నాటికి 22ఏ జాబితాలో 1,02,05,250 ఎకరాల భూమి ఉందని, అందులో ప్రైవేటు భూమి 3,73,980 ఎకరాలు మాత్రమేనని వివరించారు. 22ఏ జాబితాలో ఉన్న మొత్తం భూమిని ప్రైవేటు పట్టా భూమిగా చూపించడం సరికాదన్నారు. ప్రైవేటు భూములకు సంబంధించిన సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి పరిష్కరించేందుకు హైపవర్ ఆఫీసర్స్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం తెలిపారు. సీసీఎల్ఏ, న్యాయశాఖ కార్యదర్శి, ఐజీఆర్ఎస్ ఉన్నతాధికారితో ఈ కమిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. 22ఏ జాబితాలో ఉన్న నిరుపేదలకు సంబంధించిన ఆస్తులపై 30 రోజుల్లోగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. న్యాయబద్ధమైన, చట్టబద్ధమైన అంశాల్లో నిరుపేదలకు ఎలాంటి అన్యాయం జరగకుండా అవసరమైన చర్యలన్నీ చేపడతామని స్పష్టం చేశారు. 22ఏ సమస్యల్లో ప్రధానంగా 12 రకాల అంశాలను ప్రభుత్వం గుర్తించిందని సీఎం తెలిపారు. అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూముల కేటగిరీలో పాక్షికంగా క్రమబద్ధీకరించిన కాలనీలు, క్రమబద్ధీకరించని కాలనీలు, యూఎల్సీ మిగులు భూముల క్రమబద్ధీకరణకు త్వరలో కొత్త విధానాన్ని తీసుకురానున్నట్లు చెప్పారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న పాత దరఖాస్తులతో పాటు కొత్తగా వచ్చే దరఖాస్తులకూ ఈ విధానం వర్తించేలా చర్యలు చేపడతామన్నారు. భూముల రిజిస్ట్రేషన్, క్రమబద్ధీకరణ ప్రక్రియలను సమాంతరంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అధీకృత లేఅవుట్లలోని ప్రభుత్వ భూములు, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, డీటీసీపీ వంటి సంబంధిత సంస్థలు ఆమోదించిన లేఅవుట్లలో పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించేందుకు వారం రోజుల్లోగా సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేస్తామని సీఎం చెప్పారు. ఇలాంటి ఆస్తుల క్రమబద్ధీకరణను వేగంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. దీంతో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి అర్హతల మేరకు పరిష్కరించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సింగరేణి బొగ్గు గని ప్రాంతాల్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా స్థాయి ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. ఈ కమిటీ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ సమగ్రంగా పరిశీలించి, నిర్దేశిత అర్హత ప్రమాణాల ప్రకారం పరిష్కారం చూపుతుందని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో దీర్ఘకాలంగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న దరఖాస్తులను పరిశీలించి నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. జీవో నంబర్ 59కు సంబంధించిన అంశాలపైనా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించనుంది. కన్వేయన్స్ డీడ్స్ జారీ చేసిన 1,22,280 దరఖాస్తులను నిర్దేశిత అర్హతల ఆధారంగా తుది పరిశీలన చేసి పరిష్కరించేందుకు కమిటీని నియమించనున్నట్లు సీఎం తెలిపారు. మరో 18,590 పెండింగ్ దరఖాస్తులను కొత్త క్రమబద్ధీకరణ విధానం కింద పరిష్కరిస్తామని వెల్లడించారు. జీవో నంబర్ 118 కింద ఎల్బీనగర్ నియోజకవర్గానికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తులన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని చెప్పారు. పరిష్కారమైన కేసులను వెంటనే సెక్షన్ 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. అసైన్డ్ భూముల అంశంపై సమగ్ర న్యాయ సమీక్ష చేపట్టడంతో పాటు విస్తృతస్థాయిలో సంప్రదింపులు నిర్వహించి నిర్ణయం తీసుకోనున్నట్లు సీఎం తెలిపారు. అసైన్డ్ భూములన్నీ తెలంగాణ అసైన్డ్ భూముల బదిలీ నిషేధ చట్టం--1977 పరిధిలోకి వస్తున్నందున చట్టపరమైన అంశాలను పరిశీలించిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామని చెప్పారు. ఇందిరమ్మ పథకం కింద ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ప్రభుత్వ వ్యయంతో నిర్మించిన ఇళ్లు అత్యంత నిరుపేదలకు సంబంధించిన ఆస్తులని, అందువల్ల వాటిపై కూడా విస్తృతస్థాయి సంప్రదింపులు అవసరమని తెలిపారు. ఇందిరమ్మ పథకం కింద లబ్ధిదారుల సొంత స్థలాల్లో ప్రభుత్వ ఖర్చుతో నిర్మించిన ఇళ్లకు ఐదేళ్ల లాక్ఇన్ పీరియడ్ విధించనున్నట్లు సీఎం ప్రకటించారు. ఆ ఐదేళ్ల వ్యవధి పూర్తయిన తర్వాత వాటి క్రయవిక్రయాలకు అనుమతి మంజూరు చేసే విధంగా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. తద్వారా ప్రభుత్వ సహాయంతో నిర్మించిన ఇళ్ల విషయంలో లబ్ధిదారుల ఆస్తి హక్కులు, లావాదేవీలకు సంబంధించిన అంశాలను నిర్దిష్ట విధానంలో పరిష్కరించే అవకాశం కల్పించనున్నట్లు వివరించారు. ప్రైవేటు పట్టా భూముల్లో నాలా రుసుము చెల్లించకపోవడం వల్ల నిలిచిపోయిన కేసులపైనా ప్రభుత్వం పరిష్కారం చూపనుంది. నాలా చార్జీలు, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుములను చెల్లించేలా చేసి ఆయా భూముల క్రయవిక్రయాలకు అనుమతి కల్పించనున్నట్లు సీఎం తెలిపారు. ప్రభుత్వ భూముల్లోని ఆక్రమణలు, అనధికార లేఅవుట్లు, కాలనీలకు సంబంధించిన సమస్యలను కూడా కొత్త క్రమబద్ధీకరణ పథకం పరిధిలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. సికింద్రాబాద్ పరిధిలోని లీజ్‌హోల్డ్ ఆస్తుల ఫ్రీహోల్డ్ క్రమబద్ధీకరణ కేసులను 30 రోజుల నిర్దిష్ట వ్యవధిలో పరిష్కరించేందుకు అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ సైనికులకు సంబంధించిన అసైన్‌మెంట్ భూములు, భూదాన్ భూముల సమస్యలపైనా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. నిరుపేదలు, బలహీన వర్గాల గృహ నిర్మాణ అవసరాలకు భూమి, ఆర్థిక వనరులను సమీకరించే ఉద్దేశంతో ఈ భూములను సమగ్ర ల్యాండ్ పూలింగ్ విధానంలోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ విధానం ద్వారా సమీకరించే నిధులను ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లోని నిరుపేదల బలహీన వర్గాల గృహ నిర్మాణ పథకాలకు వినియోగించనున్నట్లు సీఎం వివరించారు.

# భూ కబ్జాలపై కాంగ్రెస్-భారాసకు చీకటి ఒప్పందం!

కబ్జా చేశారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. భారాస నేతలు కబ్జా చేశారని ఆరోపిస్తున్న భూములపై భాజపా ఆధ్వర్యంలో దండయాత్ర చేపడతామని, ఆయా భూముల్లో కాషాయ జెండా ఎగరేసి పేదలకు పంచుతామని ప్రకటించారు. కరీంనగర్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 60 శాతం మంది ప్రజలకు భూములు లేవని, 25 లక్షల కుటుంబాలకు ఇల్లు నిర్మించుకోవడానికి కనీసం గజం స్థలం కూడా లేదని ఆయన పేర్కొన్నారు. మరోవైపు భారాస నేతలు వేల ఎకరాల భూములను కబ్జా చేశారని ఆరోపించారు. బుల్లెట్ రైళ్ల కోసం కేటాయించిన భూములను కూడా భారాస నేతలు కబ్జా చేశారని బండి సంజయ్ ఆరోపించారు. భారాస నేతలు వేల ఎకరాలను కబ్జా చేశారని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈ విషయం వెల్లడించడానికి 1,000 రోజుల సమయం ఎందుకు పట్టిందని ప్రశ్నించారు. భారాస నేతలతో ఏదైనా ఒప్పందం కుదరకపోవడం వల్లే ఈ వ్యవహారం ఇప్పుడు బయటకు వచ్చిందా అని నిలదీశారు. భూ కబ్జాలపై కలెక్టర్లకు పూర్తి అధికారాలు ఇస్తే 24 గంటల్లోనే నివేదికలు అందించే అవకాశం ఉన్నప్పటికీ, ప్రభుత్వం 30 రోజుల గడువు ఎందుకు విధిస్తోందని ప్రశ్నించారు. ఈ గడువు పేరుతో ఎవరితోనైనా ఒప్పందం కుదుర్చుకునే ప్రయత్నం జరుగుతోందా అని అనుమానం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గతంలో వెలుగుచూసిన పలు వివాదాస్పద వ్యవహారాలపై జరుగుతున్న విచారణల పరిస్థితిపైనా బండి సంజయ్ ప్రశ్నలు సంధించారు. విద్యుత్తు కొనుగోళ్ల వ్యవహారం, ఫార్ములా--ఈ రేసు, కాళేశ్వరం ప్రాజెక్టు, గొర్రెల కొనుగోలు వ్యవహారాలకు సంబంధించిన విచారణలు ఏమయ్యాయని నిలదీశారు. అటవీ భూములను కబ్జా చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి సంబంధించిన ప్రభుత్వ భూములను ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. భూములపై విచారణ పేరుతో కాంగ్రెస్, భారాస మధ్య చీకటి ఒప్పందం కుదిరే అవకాశం ఉందని బండి సంజయ్ ఆరోపించారు. భూకబ్జాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం విచారణల పేరుతో కాలయాపన చేస్తోందని విమర్శించారు. ప్రజలకు సంబంధించిన భూముల సమస్యలను త్వరగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భూములు లేని పేదలకు స్థలాలు అందించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని, భూ కబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అవసరమైన డబ్బును భూకబ్జాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు సమకూర్చే అవకాశం ఉందని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, భారాస మధ్య జరుగుతున్నాయని ఆయన పేర్కొంటున్న చీకటి ఒప్పందాలపై ప్రజలు తిరగబడే రోజులు రాబోతున్నాయని వ్యాఖ్యానించారు. భూ వ్యవహారాలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని, కబ్జాలకు సంబంధించిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పేదలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అక్టోబర్ 10 నుంచి తెలంగాణలో దసరా సెలవులు




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులకు విద్యాశాఖ కీలక ప్రకటన చేసింది. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు నిర్వహించనున్న సమ్మేటివ్ అసెస్‌మెంట్-1 పరీక్షల షెడ్యూల్‌తో పాటు దసరా సెలవుల తేదీలను వెల్లడించింది. ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు సమ్మేటివ్--1 పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షలు పూర్తయిన అనంతరం అక్టోబర్ 10వ తేదీ నుంచి 22వ తేదీ వరకు పాఠశాలలకు దసరా సెలవులు కొనసాగనున్నాయి. దీంతో విద్యార్థులకు వరుసగా సెలవులు లభించనున్నాయి. సమ్మేటివ్-1 పరీక్షలను పాఠశాలల్లో సజావుగా నిర్వహించేందుకు విద్యాశాఖ తరగతుల వారీగా పరీక్షల సమయాలను కూడా ఖరారు చేసింది. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. 6వ తరగతి, 8వ తరగతి విద్యార్థులకు ఉదయం 9.15 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయి. 7వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్షలు నిర్వహించేలా సమయాన్ని కేటాయించారు. 9వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. 10వ తరగతి విద్యార్థులకు ఉదయం 9.15 గంటల నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. తరగతుల సంఖ్య, విద్యార్థుల సంఖ్య, పాఠశాలల్లో అందుబాటులో ఉన్న వసతులను దృష్టిలో ఉంచుకుని పరీక్షల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తకుండా వేర్వేరు సమయాలను నిర్ణయించినట్లు విద్యాశాఖ వెల్లడించింది. సమ్మేటివ్--1 పరీక్షల్లో భాగంగా ఆయా తరగతులకు సంబంధించిన ప్రతి సబ్జెక్టుకు పరీక్ష తేదీలను కూడా ఖరారు చేశారు. తరగతుల వారీగా సబ్జెక్టులు, పరీక్ష తేదీలు, సమయాలతో కూడిన పూర్తి స్థాయి టైమ్‌టేబుల్ ఇప్పటికే పాఠశాలలకు అందుబాటులోకి వచ్చింది. విద్యార్థులు పరీక్షల షెడ్యూల్‌ను ముందుగానే పరిశీలించి, అందుకు అనుగుణంగా చదువులో ప్రణాళిక రూపొందించుకోవాలని విద్యాశాఖ సూచించింది.

## ఒక్క గజం భూమి ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికే అప్పగిస్తా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన భూ ఆరోపణలపై తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత తీవ్రంగా స్పందించారు. తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తుల కంటే ఒక్క గజం భూమి అదనంగా ఉన్నట్లు నిరూపించినా, ఆ భూమిని ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె సవాల్ విసిరారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి తన కుటుంబంపై అసత్య ఆరోపణలు చేశారని, ఆయన మాటలపై తమకు విశ్వాసం లేదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సీబీఐ విచారణకు ఆదేశించాలని ఆమె డిమాండ్ చేశారు. కేవలం తనపైనే కాకుండా, అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రస్తావించిన 'గుంటనక్క'తో పాటు కేసీఆర్ ఫాంహౌస్‌లోని సీఎం గూఢచారి, నవీన్ రావు, కొండల్ రావు, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, జగదీశ్ రెడ్డి, రామేశ్వర్ రావు, ప్రతిమ శ్రీనివాస్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి తదితరులందరి భూములపై సమగ్ర విచారణ జరిపించాలని కవిత డిమాండ్ చేశారు. 'గుంపు మేస్త్రీ - గుంటనక్క' ముమ్మాటికీ కలిసే ఉన్నారని ఈ సందర్భంగా కవిత వ్యాఖ్యానించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కానీ, ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించిన దానికంటే గజం భూమి అదనంగా ఉన్నా ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె పునరుద్ఘాటించారు.



## కన్నడ లెజెండ్ అనంత్ నాగ్‌కు 'దాదాసాహెబ్ ఫాల్కే' పురస్కారం

సీనియర్ నటుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి అనంత్ నాగ్‌కు భారతీయ చలనచిత్ర రంగంలో అత్యున్నత పురస్కారమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 సంవత్సరానికిగాను.. భారతీయ సినిమాకు ఆయన అందించిన విశేష సేవలను గుర్తిస్తూ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపిక చేసినట్లు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) అధికారికంగా వెల్లడించింది. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ఎంపిక కమిటీ సిఫార్సు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 22న గుజరాత్‌లోని కెవాడియాలో జరగనున్న 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రదానోత్సవంలో అనంత్ నాగ్ ఈ అవార్డును అందుకోనున్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా అనంత్ నాగ్‌కు అభినందనలు తెలిపారు. అద్భుతమైన నటన, వైవిధ్యమైన పాత్రలతో, ముఖ్యంగా కన్నడ చిత్రసీమలో ఆయన చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఈ గౌరవానికి ఆయన అన్ని విధాలా అర్హులని ప్రధాని పేర్కొన్నారు. 1948 సెప్టెంబర్ 4న జన్మించిన అనంత్ నాగ్ (అనంత్ నాగర్‌కట్టె) తన సుదీర్ఘ కెరీర్‌లో 300కు పైగా చిత్రాల్లో నటించారు. వీటిలో 250కి పైగా కన్నడ చిత్రాలే ఉన్నాయి. ఆయన కన్నడతో పాటు హిందీ, తెలుగు, తమిళం, మరాఠీ, మలయాళం, ఇంగ్లీష్ భాషల్లోనూ తన నటనతో ప్రేక్షకులను మెప్పించారు. వెండితెరపైనే కాకుండా, ఆర్.కె. నారాయణ్ కథల ఆధారంగా దూరదర్శన్‌లో ప్రసారమైన 'మాల్గుడి డేస్' సీరియల్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు.

## 'ఓటుకు నోటు'పై సుప్రీంలో కీలక వాదనలు

వాదనలు వినిపించారు. 2015లో నమోదైన ఈ కేసుకు అప్పటి అవినీతి నిరోధక చట్ట నిబంధనలే వర్తిస్తాయని, ఆ చట్టం ప్రకారం లంచం ఇవ్వజూపడం నేరంగా పరిగణించలేమని ఆయన వాదించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడం ఎమ్మెల్యే అధికారిక విధి కాదని కూడా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసు 2015 నాటిదైనందున అప్పట్లో అమల్లో ఉన్న అవినీతి నిరోధక చట్టం ప్రకారమే వ్యవహరించాలని సిద్ధార్థ్ లూథ్రా కోరారు. పాత చట్టంలోని సెక్షన్లు 7, 11 లంచం తీసుకునే ప్రభుత్వ అధికారులకు వర్తిస్తాయని, సెక్షన్ 12 ప్రకారం లంచం ఇవ్వడం ప్రత్యేక నేరంగా లేదని వాదించారు. ఐక్యరాజ్యసమితి అవినీతి వ్యతిరేక తీర్మానం నేపథ్యంలో

## భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధం

ప్రశ్నించారు. ప్రజా సమస్యలు, ఆరు గ్యారంటీల అమలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై తాము ప్రశ్నలు సంధిస్తుంటే సమాధానం చెప్పకుండా సీఎం వ్యక్తిగత ఆరోపణలకు దిగుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలపై అసెంబ్లీలో సీఎం చేసిన ఆరోపణలను ఖండిస్తూ హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డిలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రజల సమస్యలకు సమాధానం చెప్పకుండా ప్రభుత్వం దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న తమపై ఎదురుదాడి చేయడం, దబాయింపులు, బెదిరింపులకు దిగడం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావని వ్యాఖ్యానించారు. ప్రజలకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 22ఏ నిషేధిత భూముల అంశంలో ప్రభుత్వం తమ పార్టీ ఇన్నాళ్లుగా చెబుతున్న విషయాలనే ఇప్పుడు అంగీకరించిందని హరీశ్‌రావు అన్నారు. 3.71 లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి సుమారు 30 లక్షల కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని సీఎం చెప్పడమే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన విషయాన్ని ముఖ్యమంత్రి స్వయంగా అంగీకరించిన నేపథ్యంలో అందుకు బాధ్యత ఎవరిదో చెప్పాలని ప్రశ్నించారు.

## 'మరి హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?'.. పొంగులేటి

ప్రశ్నించారు. "అప్పుడు నీ బుద్ధి ఎక్కడికి పోయింది?" అని హరీశ్‌రావును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడిన పొంగులేటి.. తన మామ భూములకు గత కాంగ్రెస్ ప్రభుత్వమే ఎన్ఓసీ ఇచ్చిందన్న హరీశ్ వ్యాఖ్యలపై స్పందించారు. అసైన్డ్ భూములకు అనుమతి ఇవ్వడం చట్టబద్ధం కాదని, ఏ ప్రభుత్వం అలా చేసినా తప్పేనని అన్నారు. ఆ విషయం హరీశ్‌రావుకు తెలియదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూదాన్ భూమిని నకిలీ ఎన్ఓసీతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పొంగులేటి ఆరోపించారు. అది కూడా తప్పేనని అన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ విషయంలోనూ నిషేధిత భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని ఆరోపించారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్టేటస్‌కో ఉత్తర్వులు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఏ సర్కార్ రిజిస్ట్రేషన్ చేసినా అది తప్పేనని స్పష్టం చేశారు. 22ఏ నిషేధిత జాబితాపైనా పొంగులేటి కీలక వివరాలు వెల్లడించారు. ఈ జాబితాలో ఉన్న భూముల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే పట్టా భూములని, మిగిలిన భూమంతా ప్రభుత్వ భూమేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 22ఏ జాబితా నుంచి 47,440 ఎకరాలు తగ్గించినట్లు అసెంబ్లీలో ఇప్పటికే వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాలపై త్వరలోనే పూర్తి వివరాలు బయటపెడతామని పొంగులేటి తెలిపారు. 22ఏ భూముల వ్యవహారంపై ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయాలు తీసుకోనుందని చెప్పారు.

## 2028 ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ

దిల్లీ, హైదరాబాద్:లిలి తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాతో భారాస పొత్తు ఉండబోదని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాతో ఎలాంటి పొత్తు ఉండదని విద్యార్థి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. హరియాణాలోని సోనిపట్‌లో ఉన్న ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీలో బుధవారం 'ఇన్నోవేషన్ ఇన్ గవర్నెన్స్: ది స్టోరీ ఆఫ్ ఎ స్టార్టప్ స్టేట్' అంశంపై కేటీఆర్ ప్రత్యేక ప్రసంగం చేశారు. అనంతరం విద్యార్థులతో జరిగిన ముఖాముఖిలో రాజకీయాలు, పాలన, సాంకేతికత తదితర అంశాలపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. భాజపాతో పొత్తు ఉండదన్న విషయాన్ని ఈ సందర్భంగా స్పష్టంగా వెల్లడించారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపైనా కేటీఆర్ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాలకు 24 శాతం ప్రాతినిధ్యం ఉందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం లోక్‌సభ స్థానాల సంఖ్యను దామాషా ప్రకారం పెంచినట్లయితే డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వడంలో భారాసకు అభ్యంతరం ఉండదని తెలిపారు. మొత్తం స్థానాల పెంపు సమాన దామాషాలో జరిగే విధానంపై ఆధారపడి తమ వైఖరి ఉంటుందని ఆయన వివరించారు. కృత్రిమ మేధపై జరుగుతున్న చర్చను ప్రస్తావించిన కేటీఆర్.. కొత్త సాంకేతిక పరిజ్ఞానం వచ్చిన ప్రతిసారీ ప్రజల్లో ఆందోళనలు వ్యక్తం కావడం సహజమేనని అన్నారు. గతంలోనూ ప్రతి పెద్ద సాంకేతిక పరివర్తన సమయంలో ఇలాంటి సందేహాలు, భయాలు వ్యక్తమయ్యాయని చెప్పారు. ఏఐ విషయంలోనూ అదే పరిస్థితి కనిపిస్తోందని పేర్కొంటూ, మారుతున్న సాంకేతికతను స్వీకరించి ముందుకు సాగాల్సిన అవసరం ఉందని సూచించారు. పాలనలో సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా కొత్త అవకాశాలను సృష్టించవచ్చని వివరించారు.

## లక్ష్యాలు చేరకపోతే ఈ సమావేశాలెందుకు?

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) రుణాల మొత్తం గతంతో పోలిస్తే పెరిగినప్పటికీ, ఆశించిన స్థాయిలో మంజూరు జరగలేదు. కొన్ని బ్యాంకులు ఇంకా వెనుకబడే ఉన్నాయి. ఈ పరిస్థితి మారాలి" అని అన్నారు. పీఎం సూర్యఘర్ పథకంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యం ఉందని, ఇందుకు బ్యాంకులు పెద్దఎత్తున రుణాలు అందించి సహకరించాలని కోరారు. స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలు రుణాల చెల్లింపులో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని చంద్రబాబు ప్రశంసించారు. "రుణాలు తీసుకున్న వారిలో 99 శాతానికి పైగా మహిళలు సకాలంలో తిరిగి చెల్లిస్తున్నారు. ఈ విషయంలో ఏపీ ఎస్‌హెచ్‌జీ మహిళలు దేశంలోనే నంబర్-1 స్థానంలో నిలిచారు. కేవలం 0.67 శాతం మంది మాత్రమే చెల్లింపుల్లో విఫలమవుతున్నారు. వీరి నుంచి బకాయిలు వసూలు చేసేందుకు 'వన్ టైమ్ సెటిల్‌మెంట్' (ఓటీఎస్) విధానంపై ఆలోచించాలని బ్యాంకులకు సూచిస్తున్నాను" అని వివరించారు. రాష్ట్రంలో 15 శాతం ఆర్థిక వృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అయితే ఎల్‌నినో కారణంగా కొంత ఇబ్బందికర పరిస్థితి తలెత్తిందని చంద్రబాబు తెలిపారు. ఈ ప్రతికూలతలను అధిగమించి ముందుకు సాగుతామని ధీమా వ్యక్తం చేశారు.



## డ్రగ్స్ రహిత సమాజమే పోలీసుల లక్ష్యం

- మల్కాజిగిరి సీపీ 'గణేష్ సురక్ష సంకల్ప్'
- నాగోల్‌లో ఎస్‌హెచ్‌జీ మహిళలతో అవగాహన సదస్సు

**తొలివెలుగు, నాగోల్ :** మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సీపీ సుమతి ఐపీఎస్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 'గణేష్ సురక్ష సంకల్ప్' పేరిట మండపాల వద్దే డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నాగోల్ ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ ఆధ్వర్యంలో బుధవారం బ్లైండ్స్ కాలనీ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ (ఎస్‌హెచ్‌జీ) మహిళలతో కలసి ప్రత్యేక చైతన్య సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. డ్రగ్స్ వాడకం వల్ల ఆరోగ్యపరమైన, సామాజిక, కుటుంబ సంబంధిత సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బీ నగర్ ట్రాఫిక్ డీసీపీ వి.శ్రీనివాసులు, టీఎస్ న్యాబ్ ఈగల్ టీమ్స్ డీఎస్పీ శ్రీనివాస్, నాగోల్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఉమాతో పాటు మహిళా సంఘ ప్రతినిధులు ఉమా, పుష్ప, కవిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాటం కమ్యూనిస్టుల ఘనతే

- మతోన్మాద రాజకీయాలను తిప్పికొట్టాలి: సీపీఎం పిలుపు
- వలిగొండ మండలంలో ఘనంగా వారోత్సవాలు



**తొలివెలుగు, వలిగొండ :** కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిన వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తే సహించేది లేదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి హెచ్చరించారు. సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని పహిల్వాన్‌పురం, రెడ్ల రేపాక, మొగిలిపాక గ్రామాల్లో అమరుల స్థూపాల వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నాడు భూమి, భుక్తి, విముక్తి కోసం దొరలు, నైజాం రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కులమతాలకు అతీతంగా పేదలు జరిపిన మహోన్నత ఉద్యమమిది అన్నారు. 4 వేల మంది అమరులై 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని గుర్తుచేశారు. నాటి పోరాటంలో విసునూరు రామచంద్రారెడ్డి, జన్నారెడ్డి ప్రతాప్‌రెడ్డి వంటి భూస్వాములు నైజాం ఏజెంట్లుగా వ్యవహరించారన్నారు. బీజేపీ మతోన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి, కల్కూరి రాంచందర్, మొగిలిపాక గోపాల్, కొండె క్రిష్టయ్య, కవిడే సురేష్, బూడిద మనమ్మ, గర్దాసు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పోస్టర్ ఆవిష్కరణ

- 27న యాదగిరిగుట్టలో 9వ ఆవిర్భావ వేడుకలు
- భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా కొలను శ్రీనివాస్‌రెడ్డి ఏకగ్రీవం

**తొలివెలుగు, వలిగొండ/భువనగిరి :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల పోస్టర్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బుధవారం ఆవిష్కరించారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 27న యాదగిరిగుట్టలోని లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ (జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రాంగణం)లో జరిగే వేడుకలను భువనగిరి జిల్లా ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీఎంని కోరారు. అనంతరం ఫోరం భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా కొలను శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మారగొని శ్రీనివాస్ గౌడ్, గౌరవ సలహాదారుగా బొడిగె సుదర్శన్ గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిట్టా బాలకృష్ణారెడ్డి ఆశయ సాధన కోసం ఐక్యంగా పనిచేయాలని నేతలు సూచించారు. కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య, రాష్ట్ర కార్యదర్శి చంద్రభాను నాయక్, నాయకులు గుండు దయానంద్, జగన్ యాదవ్, శ్యామల ముదిరాజ్, బట్టు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# సేవా గుణంలోనే నిజమైన తృప్తి





- భరోసా ఆస్పత్రిలో వైభవంగా అన్నప్రసాద వితరణ
- స్వయంగా భక్తులకు వడ్డించిన సబితా ఇంద్రారెడ్డి

**తొలివెలుగు, ఎల్బీనగర్ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని కర్మాన్‌ఘాట్ మైత్రిపురం కాలనీలో గల 'భరోసా న్యూరో సైకియాట్రీ హాస్పిటల్స్' ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆస్పత్రి ప్రాంగణంలో మధ్యాహ్నం నిర్వహించిన ఈ వేడుకలో 1,000 మందికి పైగా భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. ఆస్పత్రి వ్యవస్థాపకులు, సీఈఓ డాక్టర్ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ.. మానసిక ఆరోగ్యంతో కూడిన మెరుగైన సమాజాన్ని నిర్మించడమే తమ ముఖ్య లక్ష్యమని చెప్పారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా అన్నదానం నిర్వహించామని తెలిపారు. తమ ఆస్పత్రిలో మానసిక, నరాల సంబంధిత సమస్యలు, వ్యసనాల విముక్తి, డిప్రెషన్, ఆందోళనలతో పాటు పిల్లల్లో ఎదురయ్యే వికాస లోపాలకు నిపుణులైన వైద్యులతో చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మొగుళ్లపల్లి ఉపేందర్, గోవర్ధన్ రెడ్డి, ఆస్పత్రి సిబ్బంది, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## దైవచింతనతో పాటు సామాజిక సేవ

- పోచంపల్లిలో కన్నులపండువగా గణేష్ పంచమరాత్రోత్సవాలు
- భక్తులకు వైభవంగా అన్నప్రసాద వితరణ



**తొలివెలుగు, భూదాన్‌పోచంపల్లి:** భక్తిశ్రద్ధలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో గణేష్ వంచమరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. 'టై అండ్ డై' అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా బుధవారం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దాతలు తడక లతా వెంకటేష్, కర్నాటి సుధా బాలరాజు, ఈపూరి పద్మా ముత్యాలు, ముస్కూరి లతా నర్సింహ, గంజి నాగలక్ష్మి బాలరాజు, సీత పద్మకృష్ణల ఆర్థిక సహకారంతో అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమానికి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భరత లవకుమార్, ఏకేఎల్‌బీ మర్చంట్ అధ్యక్షుడు భోగ విష్ణు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. దైవచింతనతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా భక్తుల్లో సేవాభావాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు కర్నాటి బాలరాజు, ప్రధాన కార్యదర్శి/ఉపాధ్యక్షుడు గంజి బాలరాజు, సహాయ కార్యదర్శి గోలి యాదగిరి, నాయకులు సీత కృష్ణ, సీత లక్ష్మణ్, కడవేర సత్యనారాయణ, కడవేరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా విద్యా గణపతి హోమం

- విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన రాపోలు జ్ఞానేశ్వర్
- పోచంపల్లి అయ్యప్ప ఆలయంలో వేడుకలు

**తొలివెలుగు, భూదాన్ పోచంపల్లి :** పురపాలక కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం విద్యా గణపతి హోమాన్ని ఘనంగా నిర్వహించారు. మూడో రోజు విద్యా గణపతి అవతారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో స్థానిక కృష్ణవేణి పాఠశాల విద్యార్థులతో కలిసి శ్రద్ధాభక్తులతో సరస్వతి పూజా కార్యక్రమాన్ని జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్ హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, సహాయ కార్యదర్శి, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత లవకుమార్, కోశాధికారి చిలువేరు బాల నరసింహ, వంగూరు పాండు, అయ్యప్ప భక్త సమాజం సభ్యులు గుండు శ్రీరాములు, గంగాపురం వెంకటేష్ గౌడ్, బైరు లింగం గౌడ్, బోగ విష్ణు, దేవాలయ పూజారి కృష్ణ చైతన్య శర్మ తదితరులు పాల్గొన్నారు.



# పరిహారం పెంచాకే.. రోడ్డు పనులు

- ఎకరానికి రూ.1.20 కోట్లు ఇవ్వాలని నిర్వాసితుల డిమాండ్
- తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా.. వినతిపత్రం అందజేత



**తొలివెలుగు, భూదాన్ పోచంపల్లి:** 930పీ (గౌరెల్లి--భద్రాచలం) రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ఎకరానికి రూ.1.20 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష నాయకులు, రైతులు బుధవారం భూదాన్ పోచంపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా పెద్ద రావిరాల గ్రామంలో ఇదే రహదారి నిర్మాణానికి భూములు కోల్పోతున్న వారికి ఎకరానికి రూ.1.20 కోట్ల పరిహారం చెల్లిస్తున్నారని తెలిపారు. అలాగే సమీపంలోని వలిగొండ మండలంలో ఆర్‌ఆర్‌ఆర్ కోసం భూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి రూ.54 లక్షలు చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. అయితే భూదాన్ పోచంపల్లి ప్రాంతంలో నిత్యం సాగులో ఉన్న పచ్చని పొలాలకు కేవలం రూ.24 లక్షలు పరిహారంగా చెల్లించడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భూముల విలువ, సాగు పరిస్థితులు, ఇతర ప్రాంతాల్లో చెల్లిస్తున్న పరిహారాన్ని పరిగణనలోకి తీసుకుని తమకు ఎకరానికి రూ.1.20 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. పరిహారం పెంచే వరకు రహదారి నిర్మాణ పనులను కొనసాగించేందుకు అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఈ సమస్యను ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని, ప్రభుత్వం స్పందించి నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని కోరారు. ధర్నాలో జేఏసీ కన్వీనర్ వారాల శేఖర్‌రెడ్డి, అఖిలపక్ష నేతలు పాక మల్లేష్‌యాదవ్, సామ మధుసూదన్‌రెడ్డి, పాక వెంకటేష్‌యాదవ్, సామ రవీందర్‌రెడ్డి, కోట రామచంద్రారెడ్డి, ఈట్టమని మహేష్, పెరమాండ్ల దానయ్య, సురకంటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అన్నప్రసాద వితరణ

- గణేష్ నవరాత్రుల్లో అలరించిన ఆధ్యాత్మిక సేవలు - విశేషంగా హాజరైన ప్రజాప్రతినిధులు, భక్తులు

**తొలివెలుగు, రాజాపేట:** రాజాపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గద్దె బాల నర్సయ్య-సిద్దమ్మ దంపతుల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎస్సై తక్కియుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై తక్కియుద్దీన్ మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నప్రసాదం అందించడం అభినందనీయమన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దాతలతో పాటు అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులను అభినందించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి పీఏసీఎస్ చైర్మన్ నమిల మహేందర్‌గౌడ్, సర్పంచ్ కోయ మధు, ఉపసర్పంచ్ నమిల కేదారి గౌడ్, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ యువజన సంఘం బాధ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ నాయి బ్రాహ్మణుల దినోత్సవం

- ధన్వంతరి స్వామికి ప్రత్యేక పూజలు
- 50 ఏళ్లు దాటిన వారికి పింఛన్ ఇవ్వాలి: సేవా సంఘం

**తొలివెలుగు, వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలో పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ నాయి బ్రాహ్మణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణుల కులదైవమైన ధన్వంతరి స్వామికి ప్రత్యేక పూజలు చేసి, సభ్యులు కేక్ కట్ చేసి దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. పుట్టుక నుంచి మరణం వరకు సమాజానికి సేవలు అందించే నాయి బ్రాహ్మణులను ప్రభుత్వం గుర్తించాలన్నారు. 50 ఏళ్లు నిండిన నాయి బ్రాహ్మణులకు పింఛన్ మంజూరు చేయాలని, దుకాణాలకు ఉచిత విద్యుత్తు, వ్యాపార రుణాలు అందించడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నాగెల్లి వలి, పట్టణ అధ్యక్షుడు రాచమల్ల విజయ్, మాజీ అధ్యక్షుడు నాగెల్లి కృష్ణ, నాయకులు నాగేష్, పాండు, ఉమాపతి, ప్రభాకర్, భార్గవ్, వినోద్, దయాకర్, సతీష్, మధు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల కోసం చంద్రబాబు మళ్లీ అవే హామీలు ఇస్తున్నారు: శ్రీకాంత్ రెడ్డి

**స్థానిక సంస్థల ఎన్నికల కోసమే చంద్రబాబు సంక్షేమ డ్రామా ఆడుతున్నారని వైసీపీ విమర్శ**
**కొత్త ప్రభుత్వం వచ్చాక అర్హులకు పెన్షన్లు ఇవ్వడం లేదని శ్రీకాంత్ రెడ్డి ఆరోపణ**
**దాదాపు 6 లక్షల మంది పెన్షన్ లబ్ధిదారులను తొలగించారని విమర్శ**
**జగన్ తెచ్చిన జీవోతోనే అసైన్డ్ భూములకు హక్కులు దక్కుతున్నాయని వెల్లడి**
**కేంద్రం కేటాయించిన ఇళ్లు నామమాత్రమేనని వ్యాఖ్య**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలపై బూటకపు ప్రచారం చేస్తున్నారని వైసీపీ తీవ్రంగా విమర్శించింది. అన్ని రంగాల్లో విఫలమైన కూటమి ప్రభుత్వం, జగన్ ప్రవేశపెట్టిన పథకాలకు ఇప్పుడు ఘనతను దక్కించుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించింది. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం పార్టీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల హామీలను విస్మరించి మహిళలు, రైతులు, యువత సహా అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు మోసం చేశారని ఆయన మండిపడ్డారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మళ్లీ అవే హామీలను వల్లె వేస్తున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బలహీన వర్గాలకు, మహిళలకు కొత్తగా పింఛన్లు మంజూరు చేయలేదని శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. అర్హులైన లబ్ధిదారులందరికీ పింఛన్లు మంజూరు చేసిన తేదీ నుంచి కాకుండా, బకాయిలతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులు తమ పింఛన్ల దరఖాస్తుల ఆమోదం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. జగన్ హయాంలో వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పింఛన్లు అందేవని, చంద్రబాబు ఆ సమర్థవంతమైన వ్యవస్థను నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఏదో ఒక సాకు చూపి లబ్ధిదారుల సంఖ్యను తగ్గిస్తున్నారని, జగన్ హయాంలో దాదాపు 69 లక్షల మందికి పింఛన్లు అందగా, చంద్రబాబు ప్రభుత్వం సుమారు ఆరు లక్షల మందిని తొలగించిందని ఆరోపించారు. ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి లేమిని స్పష్టం చేస్తోందన్నారు.దఅసైన్డ్ భూములపై చంద్రబాబు చేస్తున్న ప్రచారాన్ని శ్రీకాంత్ రెడ్డి తప్పుదోవ పట్టించే చర్యగా అభివర్ణించారు. పదేళ్లుగా వివాదాస్పద అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న వారికి పట్టా హక్కులు కల్పించే జీవోను జగన్ ప్రభుత్వమే తీసుకొచ్చిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ భూములను ఫ్రీహోల్డ్ ఆస్తులుగా మార్చడం ఆ జీవో ఫలితమేనని, కానీ దీనిని తమ ఘనతగా చెప్పుకుంటూ ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. రాష్ట్రానికి 5 లక్షల ఇళ్లు కేటాయించామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పడంపై స్పందిస్తూ.. జగన్ ప్రభుత్వం మహిళల పేరు మీద పంపిణీ చేసిన 30 లక్షల ఇళ్ల స్థలాల పట్టాలతో పోలిస్తే ఇది చాలా తక్కువని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై తీర్పు రిజర్వ్ చేసిన ఏపీ హైకోర్టు.. తీర్పుపై సర్వత్రా ఆసక్తి!

**స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో విచారణ**
**ప్రభుత్వ జీవోలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై వాదనలు పూర్తి**
**రిజర్వేషన్ల ఖరారుపై ప్రభుత్వానికి పలు కీలక ప్రశ్నలు సంధించిన ధర్మాసనం**
**రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదికను పరిశీలిస్తామన్న కోర్టు**
**అన్ని నివేదికలు చూశాకే తుది నిర్ణయమంటూ తీర్పును రిజర్వ్**



ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీలకు) 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోలపై దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణను ముగించింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, ఈ వ్యవహారంపై తన తీర్పును రిజర్వ్ చేసింది. ప్రభుత్వ నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం ప్రకటిస్తామని స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళితే, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు కేటాయిస్తూ ప్రభుత్వం ఇటీవల 1065, 105 జీవోలను జారీ చేసింది. అయితే, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల మొత్తం రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా నిర్దేశించిన 50 శాతం పరిమితిని దాటుతున్నాయని, ఈ జీవోలను చట్టవిరుద్ధంగా ప్రకటించాలని కోరుతూ న్యాయవాది తాండవ యోగేష్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా జీవోలను సవరించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా ప్రభుత్వ తీరుపై ధర్మాసనం పలు కీలక ప్రశ్నలు లేవనెత్తింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని కమిషన్‌ను ఏర్పాటు చేయడానికి గల ప్రధాన ఉద్దేశం ఏమిటని ప్రశ్నించింది. ఆ కమిషన్ నియామక ఉత్తర్వులను కోర్టు ముందు ఉంచాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 34 శాతం రిజర్వేషన్లను సిఫారసు చేయడానికి కమిషన్ ఎలాంటి అధ్యయనం చేసింది? అందుకు ఆధారంగా తీసుకున్న గణాంకాలు, ప్రాతిపదిక ఏమిటి? అనే వివరాలను సమగ్రంగా తెలియజేయాలని ధర్మాసనం ప్రభుత్వాన్ని కోరింది. కమిషన్ సమర్పించిన పూర్తి నివేదికను తామే స్వయంగా పరిశీలిస్తామని స్పష్టం చేసింది. గతంలో రాష్ట్ర ప్రణాళికా విభాగం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను కూడా కోర్టు ముందు ఉంచాలని, ఆ సర్వే ఉద్దేశంపై స్పష్టత ఇవ్వాలని ఆదేశించింది. ప్రభుత్వం సమర్పించే అన్ని నివేదికలు, గణాంకాలు, ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే స్థానిక సంస్థల్లో బీసీలకు 34% రిజర్వేషన్ల అంశంపై తుది నిర్ణయం వెలువరిస్తామని ధర్మాసనం తేల్చిచెప్పింది. ఈ క్రమంలో తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు తీర్పును రిజర్వ్‌లో ఉంచుతున్నట్లు ప్రకటించింది. హైకోర్టు తీర్పుతోనే స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల భవిష్యత్తు తేలనుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# జిన్‌పింగ్‌కు బ్రెయిన్ స్ట్రోక్.. ఆసుపత్రిలో చికిత్స! సోషల్ మీడియాలో కలకలం



న్యూఢిల్లీలో జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు తర్వాత చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆరోగ్యంపై సోషల్ మీడియాలో తీవ్రమైన ప్రచారం జరుగుతోంది. సదస్సు మధ్యలో ఆయన సొమ్మసిల్లి పడిపోయారని, ఆ తర్వాత తీవ్రమైన బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యారని వదంతులు వ్యాపించాయి. అయితే, ఈ ఆరోపణలకు ఎలాంటి అధికారిక ధ్రువీకరణ లేదు. చైనాలో ప్రవాస జీవితం గడుపుతున్న విపక్ష నేత వాన్‌జున్ క్వీ ఈ ప్రచారానికి తెరలేపడంతో ఇది అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. తన సోషల్ మీడియా పోస్టులో వాన్‌జున్ క్వీ పలు ఆరోపణలు చేశారు. సదస్సులో అస్వస్థతకు గురైన జిన్‌పింగ్‌కు ఆయన వ్యక్తిగత వైద్య బృందం అత్యవసర చికిత్స అందించిందని, భారత్‌లోని ఆసుపత్రిలో చేరితే విషయం బయటకు పొక్కుతుందని భయపడి పర్యటనను అర్ధాంతరంగా ముగించుకుని ప్రత్యేక విమానంలో చైనాకు తిరిగి వెళ్లారని పేర్కొన్నారు. బీజింగ్‌లో దిగిన వెంటనే ఆయనను హెలికాప్టర్‌లో నేరుగా మిలిటరీ ఆసుపత్రికి తరలించారని, అక్కడ ఇస్కీమిక్ స్ట్రోక్‌కు శస్త్రచికిత్స జరిగిందని, ప్రస్తుతం ఆయన ఐసీయూలో ఉన్నారని క్వీ ఆరోపించారు. అయితే, ఈ ప్రచారానికి, అధికారిక రికార్డులకు ఏమాత్రం పొంతన లేదు. చైనా విదేశాంగ శాఖ ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే, సెప్టెంబర్ 12, 13 తేదీల్లో జిన్‌పింగ్ సదస్సులో పాల్గొన్నారు. సెప్టెంబర్ 12న న్యూఢిల్లీకి చేరుకుని, తొలి సెషన్‌లో ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. 13న రెండో సెషన్‌లోనూ పాల్గొని, మధ్యాహ్నం ఢిల్లీ నుంచి బయలుదేరారు. భారత ఉన్నతాధికారులు ఆయనకు విమానాశ్రయంలో వీడ్కోలు పలికారు. సెప్టెంబర్ 12న ప్రధాని మోదీ ఇచ్చిన విందుకు జిన్‌పింగ్ గైర్హాజరైనప్పటికీ, సుదీర్ఘ ప్రయాణం, వరుస సమావేశాల కారణంగా ఆయన విశ్రాంతి తీసుకున్నారని, ఆయన స్థానంలో విదేశాంగ మంత్రి వాంగ్ యీ హాజరయ్యారని సంబంధిత వర్గాలు తెలిపాయి. అలాగే, సదస్సులో మోదీ ప్రసంగిస్తూ మధ్యలో ఆగి జిన్‌పింగ్ వైపు చూసి 'అంతా ఓకేనా?' అని అడగటం కూడా చర్చనీయాంశమైంది. అయితే అది ట్రాన్స్‌లేషన్ హెడ్‌ఫోన్లలో సాంకేతిక సమస్య వల్లే జరిగిందని, ఆరోగ్య సమస్య కాదని నివేదికలు చెబుతున్నాయి. సదస్సు ముగిసిన తర్వాత కూడా జిన్‌పింగ్‌కు సంబంధించిన అధికారిక కార్యక్రమాలపై చైనా ప్రభుత్వ మీడియా కథనాలు ప్రచురిస్తూనే ఉంది. ఈ వదంతులు కేవలం ఒక రాజకీయ ప్రత్యర్థి నుంచి వచ్చినవేనని, వీటికి ఎలాంటి ఆధారాలు లేవని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' సైతం 'కమ్యూనిటీ నోట్స్' జతచేసింది. ఇప్పటివరకు, జిన్‌పింగ్ ఆరోగ్యానికి సంబంధించి వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలేనని, అధికారిక దౌత్య రికార్డులతో అవి సరిపోలడం లేదని స్పష్టమవుతోంది.



# దిశ శాలియన్ కేసు: ఆమె ఎవరో కూడా తెలియదన్న ఆదిత్య థాకరే

**దిశ శాలియన్ కేసులో తన పేరు చేర్చడంపై స్పందించిన ఆదిత్య థాకరే**
**రాజకీయ దురుద్దేశంతోనే తన ప్రతిష్టకు భంగం కలిగించే ప్రయత్నం**
**ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నారని వ్యాఖ్య**

బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాజీ మేనేజర్ దిశ శాలియన్ మృతి కేసులో తన పేరును చేర్చడంపై మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే కుమారుడు ఆదిత్య థాకరే తొలిసారిగా స్పందించారు. అసలు దిశ శాలియన్ ఎవరో కూడా తనకు తెలియదని, ఆమెను తాను ఎప్పుడూ కలవలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక పోస్టు పెట్టారు. రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కొందరు ఉద్దేశపూర్వకంగానే తనను లక్ష్యంగా చేసుకుని, తన ప్రతిష్ఠకు భంగం కలిగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆదిత్య ఆరోపించారు. ఎటువంటి ఆధారాలు లేదా వాస్తవాలు లేకుండా తనపై నిందారోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇలాంటి కుట్రపూరిత చర్యలతో ప్రజా క్షేత్రంలో తమ పోరాటాన్ని అడ్డుకోలేరని తేల్చిచెప్పారు. ఈ కేసు దర్యాప్తు ఎటువంటి రాజకీయ జోక్యం, వ్యక్తిత్వ హననం లేకుండా నిష్పక్షపాతంగా, సజావుగా సాగాలని కోరారు. 2020 జూన్ 8న దిశ శాలియన్ అనుమానాస్పద స్థితిలో మరణించిన విషయం సంగతి తెలిసిందే. ఆ తర్వాత కొద్ది రోజులకే సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ కూడా తన నివాసంలో విగతజీవిగా కనిపించారు. ఈ జంట మరణాలు అప్పట్లో మహారాష్ట్ర రాజకీయాల్లో పెను దుమారం రేపాయి. అప్పట్లోని ఉద్ధవ్ థాకరే ప్రభుత్వం ఈ కేసును కప్పిపుచ్చే ప్రయత్నం చేసిందంటూ ప్రతిపక్షాల నుంచి తీవ్ర ఆరోపణలు వ్యక్తమయ్యాయి. ఇటీవల బాంబే హైకోర్టు ఈ కేసు దర్యాప్తును సీబీఐకి బదిలీ చేసింది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో ఆదిత్య థాకరేతో పాటు నటులు డీనో మోరియా, రియా చక్రవర్తి పేర్లను చేర్చినట్లు అధికారులు తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఆదిత్య థాకరే పైవిధంగా స్పందించారు.

# మద్యం తాగుతుంటే చెంప పగులగొట్టిన తండ్రి.. వైరల్ వీడియో ఇదిగో!

**స్నేహితులతో మద్యం తాగుతున్న బ్లాగర్‌కు తండ్రి షాక్**
**కొడుకు అరుష్ భోలాను చెంపదెబ్బ కొట్టిన తండ్రి**
**సోషల్ మీడియాలో వైరల్ అయిన 35 సెకన్ల వీడియో**
**ఇది నిజమా లేక నటన మాత్రమేనా అని నెటిజన్ల చర్చ**

సోషల్ మీడియాలో ఏ వీడియో ఎప్పుడు వైరల్ అవుతుందో అంచనా వేయలేం. తాజాగా, ప్రముఖ ఇండియన్ బ్లాగర్ అరుష్ భోలాకు సంబంధించిన ఒక వీడియో అంతర్జాలంలో సంచలనంగా మారింది. తన నివాసంలో స్నేహితులతో కలిసి మద్యం సేవిస్తుండగా, అకస్మాత్తుగా వచ్చిన అరుష్ తండ్రి అతని చెంప చెళ్లుమనిపించారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. సుమారు 35 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియోలో, అరుష్ భోలా తన స్నేహితులతో కలిసి మద్యం సేవిస్తూ కనిపించాడు. ఆ సమయంలో అతని తండ్రి అక్కడికి చేరుకున్నారు. తండ్రిని చూసిన అరుష్ నవ్వేందుకు ప్రయత్నించగా, ఆయన ఒక్కసారిగా కుమారుడి చెంపపై బలంగా కొట్టారు. ఈ అనూహ్య పరిణామంతో అక్కడున్న స్నేహితులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన వారిని కూడా వదల్లేదు. వారిపైనా చేయి చేసుకున్నారు. ఈ వీడియోపై నెటిజన్లు భిన్నరకాలుగా స్పందిస్తున్నారు. కొందరు ఇది వాస్తవమని అభిప్రాయపడుతుండగా, మరికొందరు మాత్రం కేవలం వ్యూస్ కోసమే రూపొందించిన నాటకమని కామెంట్లు చేస్తున్నారు. కుటుంబంలో జరిగిన వ్యక్తిగత విషయాలను ఇలా వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం సరికాదని పలువురు విమర్శిస్తున్నారు. కారణం ఏదైనప్పటికీ, ఈ తండ్రీకొడుకుల వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.

# తిరుమలలో 32 ఉచిత ఈవీ బస్సుల సేవలను ప్రారంభించిన చంద్రబాబు

తిరుమల క్షేత్రంలో పర్యావరణ పరిరక్షణతో పాటు భక్తులకు మరింత సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలను అందించేందుకు సిద్ధం చేసిన ఉచిత ఈవీ బస్సుల సేవలు బుధవారం నుంచి అందుబాటులోకి వచ్చాయి. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల శుభసందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఉచిత ఎలక్ట్రిక్ బస్సులను తిరుమలలో ఘనంగా ప్రారంభించారు. పర్యావరణహిత రవాణా కోసం రిలయన్స్ సంస్థ 25 ఎలక్ట్రిక్ బస్సులను అందించగా, బయోటెక్ సంస్థ 7 బస్సులను టీటీడీకి ఉచితంగా అందజేసింది. బస్సులతో పాటుగా 'జియో-బీపీ' సహకారంతో ప్రత్యేక ఎలక్ట్రిక్ వాహన ఛార్జింగ్ స్టేషన్, ఇతర మౌలిక సదుపాయాలను రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేసింది. గత జూన్ నెలలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ, తిరుమల కొండపై కాలుష్యాన్ని తగ్గించేందుకు టీటీడీకి రిలయన్స్ ఫౌండేషన్ ద్వారా 25 ఈవీ బస్సులను విరాళంగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు బస్సులు కొండపైకి చేరుకుని నేడు భక్తుల సేవలకు అందుబాటులోకి వచ్చాయి. బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే లక్షలాది మంది భక్తులకు మాడ వీధులు, కాటేజీలు మరియు దర్శన క్యూలైన్ల వద్దకు ఉచితంగా చేరుకోవడానికి ఈ బస్సులు ఎంతగానో ఉపయోగపడనున్నాయి.





# ముక్కు కొరికేసిన భర్త... మంచిర్యాలలో దారుణం

తెలంగాణలోని మంచిర్యాల జిల్లాలో ఓ కిరాతక ఘటన వెలుగుచూసింది. భార్యాభర్తల మధ్య తలెత్తిన వివాదంలో ఆగ్రహానికి లోనైన భర్తే, భార్య ముక్కు కొరికి తీవ్రంగా గాయపరిచాడు. ఈ అమానుష ఘటన బుధవారం కొటపల్లి మండలంలో చోటుచేసుకుంది. మణిచందర్, మమత దంపతులకు ఎనిమిదేళ్ల క్రితం వివాహం జరగగా, వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొంతకాలంగా కుటుంబ కలహాల కారణంగా మమత తన పుట్టింట్లోనే నివసిస్తోంది. ఈ క్రమంలో భార్యను తిరిగి తన వెంట తీసుకెళ్లేందుకు మణిచందర్ నేడు అత్తవారింటికి వెళ్లాడు. అయితే మమతను పంపేందుకు ఆమె తండ్రి నిరాకరించడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కోపోద్రిక్తుడైన మణిచందర్ తన మామపై కర్రతో దాడి చేశాడు. భర్తను అడ్డుకునేందుకు ప్రయత్నించిన మమతపై కూడా అతను విచక్షణారహితంగా దాడి చేసి, ఆమె ముక్కును కొరికేశాడు. ఈ ఘటనలో బాధితురాలి ముక్కు భాగం తీవ్రంగా దెబ్బతింది. స్థానికులు వెంటనే స్పందించి బాధితురాలికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం ఆమెను వరంగల్‌లోని మహాత్మా గాంధీ మెమోరియల్ (ఎంజీఎం) ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నాన్‌స్టిక్ పాన్ అంచుల్లో జిడ్డు పోవట్లేదా? ఇలా చేస్తే చిటికెలో క్లీన్!

**నాన్‌స్టిక్ పాన్ అంచుల జిడ్డును గోరువెచ్చని నీటితో తొలగించొచ్చు**
**మొండి జిడ్డు ఉంటే 10-15 నిమిషాలు నానబెట్టాలి**
**బేకింగ్ సోడా పేస్ట్‌తో మొండి జిడ్డును సున్నితంగా శుభ్రం చేయాలి**
**వెనిగర్, నీటిని సమానంగా కలిపి అంచులను తుడవొచ్చు**
**స్టీల్ స్క్రబ్బర్లు, గరుకైన క్లీనింగ్ ప్యాడ్లు వాడొద్దు**

వంట పూర్తయ్యాక నాన్‌స్టిక్ పాన్‌ను శుభ్రం చేయడం పెద్ద కష్టమేమీ కాదు. కానీ అంచుల చుట్టూ పేరుకునే జిడ్డు మాత్రం అంత సులభంగా వదలదు. నూనె, వంట పదార్థాల మరకలు, మిగిలిపోయిన ఆహార పదార్థాలు క్రమంగా పాన్ అంచులపై పేరుకుని అంటుకుపోతాయి. ఎంత డిష్‌వాష్ లిక్విడ్‌తో కడిగినా పూర్తిగా పోనట్లుగా కనిపిస్తాయి. అయితే ఇందుకోసం ఖరీదైన క్లీనర్లు అవసరం లేదు. ఇంట్లో ఉండే కొన్ని వస్తువులతోనే ఈ జిడ్డును సులభంగా తొలగించొచ్చు.

**ముందుగా గోరువెచ్చని నీటితో..**

వంట పూర్తయిన వెంటనే పాన్‌ను కడగకండి. ముందుగా పూర్తిగా చల్లారనివ్వండి. తర్వాత పాన్‌లో గోరువెచ్చని నీళ్లు పోసి, కొన్ని చుక్కల మైల్డ్ డిష్‌వాష్ లిక్విడ్ వేయండి. మెత్తని స్పాంజ్ లేదా గుడ్డతో అంచులను నెమ్మదిగా తుడవండి. జిడ్డు గట్టిగా ఉంటే 10-15 నిమిషాలు నానబెట్టండి. దీంతో పేరుకున్న మురికి మెత్తబడి సులభంగా తొలగిపోతుంది.

**బేకింగ్ సోడాతో ఇలా..**

జిడ్డు ఇంకా అలాగే ఉంటే కొద్దిగా బేకింగ్ సోడాను నీటితో కలిపి పలుచని పేస్ట్‌లా చేసుకోండి. దీన్ని జిడ్డు ఉన్న ప్రాంతంలో మాత్రమే రాసి కొన్ని నిమిషాలు ఉంచండి. తర్వాత మెత్తని స్పాంజ్ లేదా గుడ్డతో సున్నితంగా తుడవండి. గట్టిగా రుద్దకండి. అలా చేస్తే నాన్‌స్టిక్ పూత దెబ్బతినే అవకాశం ఉంటుంది.

**వెనిగర్ కూడా ఉపయోగపడుతుంది**

అంటుకుపోయిన జిడ్డు కోసం తెల్ల వెనిగర్, నీటిని సమాన మోతాదులో కలిపి ఉపయోగించొచ్చు. ఈ మిశ్రమంలో మెత్తని గుడ్డను ముంచి పాన్ అంచులను తుడవండి. వెనిగర్‌ను ఎక్కువసేపు పాన్‌పై ఉంచకండి. తర్వాత మైల్డ్ డిష్ సోప్‌తో కడిగి శుభ్రం చేయాలి.

**స్టీల్ స్క్రబ్బర్‌కు దూరంగా..**

జిడ్డు పోవడం లేదని స్టీల్ స్క్రబ్బర్‌తో రుద్దడం అస్సలు మంచిది కాదు. దీంతో నాన్‌స్టిక్ పూతపై గీతలు పడొచ్చు. రఫ్ క్లీనింగ్ ప్యాడ్లు, గరుకైన పొడులను కూడా ఉపయోగించకపోవడమే మంచిది. మెత్తని స్పాంజ్, మైక్రోఫైబర్ గుడ్డ లేదా మెత్తని బ్రష్ వాడటం సురక్షితం.

**చివర్లో ఇలా చేయండి**

జిడ్డు పూర్తిగా తొలగిన తర్వాత పాన్‌ను నీటితో బాగా కడిగి శుభ్రమైన కిచెన్ టవల్‌తో తుడవాలి. ముఖ్యంగా అంచులు, రిమ్ వద్ద నీరు లేదా మిగిలిన మురికి ఉండకుండా చూసుకోవాలి. వంట పూర్తయిన తర్వాత పాన్‌ను ఎక్కువసేపు అలాగే వదిలేయకుండా శుభ్రం చేస్తే జిడ్డు మందంగా పేరుకోదు. ఇలా జాగ్రత్తగా శుభ్రం చేస్తే నాన్‌స్టిక్ పాన్ ఎక్కువకాలం కొత్తదానిలా ఉంటుంది.



# లంబోదరుడి లీల.. భాగ్యనగరంలో రూ.10 వేల కోట్ల వ్యాపారంగా మారిన వేడుక

**హైదరాబాద్ గణేశ్ ఉత్సవాల్లో రూ.10 వేల కోట్ల వరకు వ్యాపారం**
**శూన్యమాసంలో డీలాపడ్డ వ్యాపారాలకు పండుగతో కొత్త ఊపిరి**
**ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న నవరాత్రులు**
**విగ్రహాల తయారీ నుంచి నిమజ్జనం వరకు ప్రతి దశలోనూ ఆర్థిక చైతన్యం**



వినాయక చవితి వచ్చిందంటే చాలు, భాగ్యనగరం భక్తి పారవశ్యంలో మునిగిపోతుంది. గల్లీ గల్లీలో కొలువుదీరే గణనాథుడికి చేసే సేవలో ఎలాంటి లోటూ ఉండదు. అయితే, ఈ భక్తి సంబరం వెనుక నగర ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు అందించే ఓ పెద్ద వాణిజ్య కోణం కూడా ఉంది. గణపతి ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక ఆనందాన్ని మాత్రమే కాదు, లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తూ వేల కోట్ల రూపాయల వ్యాపారానికి వేదికగా నిలుస్తున్నాయి.

**ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు**

వివాహాలు, శుభకార్యాలు లేని శూన్యమాసంలో వెలవెలబోయిన ఎన్నో వ్యాపారాలకు గణేశ్ నవరాత్రులు కొత్త ఊపిరినిస్తాయి. ముఖ్యంగా టెంట్ హౌస్‌లు, లైటింగ్, డీజే సౌండ్ సిస్టమ్స్, బ్యాండ్ మేళాలు, క్యాటరింగ్ సర్వీసుల వారికి ఈ పది రోజులు చేతినిండా పని దొరుకుతుంది. భాగ్యనగర గణేశ్ ఉత్సవ సమితి అంచనాల ప్రకారం, ఈ ఉత్సవాల సందర్భంగా నగరంలో దాదాపు రూ.6,000 కోట్ల వ్యాపారం జరుగుతుంది. అయితే అనధికారిక లెక్కల ప్రకారం ఇది రూ.10,000 కోట్లు దాటుతుందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. దేశంలో మహారాష్ట్ర తర్వాత అంతటి వైభవంగా గణేశ్ ఉత్సవాలు జరిగేది హైదరాబాద్‌లోనే. ఈ ఉత్సవాలు ప్రత్యక్షంగా సుమారు రెండు లక్షల మందికి, పరోక్షంగా మరో నాలుగు లక్షల మందికి ఉపాధిని అందిస్తున్నాయని అంచనా. విగ్రహాలు తయారు చేసే కళాకారులు, పందిళ్ల అలంకరణ చేసేవారు, పూలు, పండ్లు అమ్మేవారు, పురోహితులు, తీన్‌మార్ కళాకారులు, నిమజ్జనం కోసం ట్రక్కులు, లారీలు నడిపేవారు.. ఇలా ఎన్నో రంగాల వారు ఈ పండుగపై ఆధారపడి జీవిస్తున్నారు. ఒక్క విగ్రహాల విక్రయాలే రూ.100 కోట్లకు పైగా ఉండగా, మండపాల అలంకరణకు మరో రూ.200 కోట్లు ఖర్చు చేస్తున్నారంటే ఉత్సవాల ఆర్థిక స్థాయిని అర్థం చేసుకోవచ్చు. భక్తులు భక్తితో ఖర్చు చేసే ప్రతి రూపాయి, నగర ఆర్థిక వ్యవస్థలో తిరుగుతూ ఎందరికో జీవనోపాధిని అందిస్తోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అందుకే గణేశ్ ఉత్సవం కేవలం భక్తి సంబరమే కాదు, నగర ఆర్థిక వ్యవస్థలో ప్రతి ఒక్కరినీ భాగస్వామిని చేసే ఒక పెద్ద ఉపాధి యజ్ఞం.

# యూపీఐపై కొత్త రుసుము.. తిరిగి నగదు వైపు అడుగులేనా?




యూపీఐ ద్వారా జరిగే కొన్ని వ్యాపార లావాదేవీలపై కొత్తగా మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించడం పట్ల రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఆర్ఏఐ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నిర్ణయం దేశాన్ని మళ్లీ నగదు ఆధారిత ఆర్థిక వ్యవస్థ వైపు మళ్లించే ప్రమాదం ఉందని హెచ్చరించింది. 2026 అక్టోబర్ 15వ తేదీ నుంచి అమల్లోకి రానున్న ఈ నూతన నిబంధనల ప్రకారం, రూ. 2,000 దాటిన వ్యాపార చెల్లింపులపై ఈ రుసుము వర్తిస్తుంది. కొత్త నిబంధనల మేరకు, వినియోగదారుల నుంచి వ్యాపారులకు జరిగే రూ. 2,000 పైబడిన చెల్లింపులపై 0.4 శాతం ఎండీఆర్ విధిస్తారు. రైల్వే, టెలికాం, ఇన్సూరెన్స్, ఇంధనం వంటి రంగాలకు ఫ్లాట్‌గా రూ. 5 రుసుము ఉంటుంది. అయితే, యూపీఐ క్యూఆర్ కోడ్‌ల ద్వారా నెలకు రూ. 1 లక్ష లోపు లావాదేవీలు నిర్వహించే చిన్న వ్యాపారులకు ఈ ఛార్జీల నుంచి మినహాయింపు కల్పించారు. ఈ మార్పు కేవలం 4 శాతం లావాదేవీలపై మాత్రమే ప్రభావం చూపుతుందని, మిగిలిన 96 శాతం వ్యాపార లావాదేవీలు ఉచితంగానే కొనసాగుతాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ నిర్ణయంపై రిటైలర్ల సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. “తక్కువ లాభాలతో పనిచేసే చిన్న వ్యాపారులు ఇకపై యూపీఐ కంటే నగదు లావాదేవీలకే ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంది” అని ఆర్ఏఐ సీఈఓ కుమార్ రాజగోపాలన్ పేర్కొన్నారు. దీపావళి పండుగ సీజన్‌కు ముందు ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సరైంది కాదని, ఇది వ్యాపారాలపై మరింత భారం మోపుతుందని క్లాతింగ్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు సంతోష్ కటారియా తెలిపారు. గతంలో నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించిన వ్యాపారులే, ఇప్పుడు తిరిగి నగదును ప్రోత్సహించే పరిస్థితి నెలకొంటుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఛార్జీలు ప్రభుత్వ పన్ను కాదని, యూపీఐ వ్యవస్థను నిర్వహించే బ్యాంకులకు, పేమెంట్ యాప్ సంస్థలకు వెళ్లే రుసుము అని ప్రభుత్వ వర్గాలు వివరించాయి. ఈ నిర్ణయాన్ని ఐదేళ్ల క్రితమే ప్రతిపాదించామని, దీనిని వెనక్కి తీసుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశాయి. వినియోగదారులపై ఎలాంటి భారం పడదని ప్రభుత్వం పునరుద్ఘాటించింది. వెరసి, ఈ మార్పుల ప్రభావం వ్యాపారులపైనే ఉంటుంది తప్ప, సాధారణ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.

# భారత యుద్ధనౌకను ఢీకొన్న పాక్ నౌక



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16: అంతర్జాతీయ జలాల్లో భారత నౌకాదళానికి చెందిన యుద్ధ నౌకను పాకిస్థానీ నౌకాదళ నౌక ఢీకొంది. ఈ ఘటన దరిమిలా ఢిల్లీలోని అత్యున్నత దౌత్యాధికారిని భారత ప్రభుత్వం పిలిపించింది. కాగా భారత యుద్ధనౌకకు ఎలాంటి నిర్మాణపరమైన నష్టం జరగడం గానీ నౌకలోని సిబ్బంది గాయపడడం గానీ జరగలేదు. పాక్ నౌకాదళాల ఆమోదయోగ్యం కాని, వృత్తివిరుద్ధ ప్రవర్తన కారణంగానే ఈ ఘటన జరిగినట్టు భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో విమర్శించింది. అరేబియా సముద్రంలో ఇది రెండో ఘటన. ఏడెన్ గల్ఫ్ సమీపంలో సముద్రపు దొంగల నిరోధక, నిఘా మిషన్ల కోసం మోహరించిన భారత నౌకాదళ ఆస్తులకు పాక్ యుద్ధ నౌకలు అత్యంత సమీపంలో ప్రమాదకరమైన విన్యాసాలకు ప్రయత్నించినట్టు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. భారత యుద్ధనౌక సాధారణ నిఘా విధుల్లో ఉండగా పీఎన్ఎస్ హువైన్ అనే ఆఫ్‌షోర్ గస్తీ నౌక దానిని వెంబడించింది. ప్రమాద సంకేతాలను తెలియచేయడానికి ఉపయోగించే చానల్ 16(సముద్ర రేడియో చానెల్) ద్వారా పదేపదే హెచ్చరికలు జారీచేసినట్టు వర్గాలు తెలిపాయి. అయినప్పటికీ పాకిస్థానీ నౌక అకస్మాత్తుగా వేగం పెంచి భారత యుద్ధనౌక ముందు భాగాన్ని కుడి వైపు నుంచి నేరుగా ఢీకొట్టింది. చివరికి పాక్ నౌక ముందు భాగం భారత యుద్ధనౌకను తాకిందని వర్గాలు వివరించాయి. భారత్ వైపు ఎటువంటి నిర్మాణాత్మక నష్టం గానీ, గాయాలు గానీ, సామర్థ్య లోపం గానీ తెలియరాలేదు. ఈ ఘటన తర్వాత భారత యుద్ధనౌక తన కార్యకలాపాలను కొనసాగించింది అని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.



## రైతు, కూలీల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- రుణభారం తగ్గించి, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి
- రాజాపేటలో ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**తొలివెలుగు, రాజాపేట :** తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని ఏఐకేఎంఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, ఇఫ్టూ జిల్లా నాయకుడు రేగు శ్రీశైలం డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించనున్న ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభల పోస్టర్లను బుధవారం రాజాపేట మండల కేంద్రంలో వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బేజాడి కుమార్ మాట్లాడుతూ.. రైతులకు పెట్టుబడి అవసరమైన సమయానికి 'రైతు భరోసా' నిధులు విడుదల చేయకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో పెట్టుబడి సాయం అందించడంతో పాటు పంటలకు గిట్టుబాటు ధర, సాగునీరు, నాణ్యమైన ఎరువులు-విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, కూలీలకు ఏడాదంతా ఉపాధి, కనీస వేతనాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మేకల వెంకటేష్, ఆర్.ఉదయ్, బి.నరసింహులు, కే.కృష్ణయ్య, బి.సిద్ధులు, ఏ.రంజిత్, బి.కొమురయ్య, పి.మల్లయ్య, ఎం.ఉపేందర్, డి.రవి, బి.మహేందర్, కె.నర్సింహులు, భిక్షపతి, బి.స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సభను జయప్రదం చేయండి

- 28న ప్రజాప్రతినిధులకు సన్మాన కార్యక్రమం: ఇంజ మహేష్ మాదిగ
- ఆత్మ కమిటీ డైరెక్టర్ బడే ఉపేంద్రకు ఘన సత్కారం



**తొలివెలుగు, రాజాపేట :** రాజాపేట మండల కేంద్రంలో బుధవారం ఇంజ మహేష్ మాదిగ అధ్యక్షతన మాదిగ సామాజిక వర్గ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో గెలుపొందిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను సన్మానించేందుకు ఈ నెల 28న ప్రత్యేక 'ఆత్మీయ సభ'ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా మాదిగలంతా ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆత్మ కమిటీ డైరెక్టర్‌గా ఎంపికైన బడే ఉపేంద్ర, ఎమ్మార్పీఎస్ చల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు స్వామి మాదిగను నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాంగోళ్ల కృష్ణ మాదిగ, దుబ్బాసి శ్రీనివాస్ మాదిగ, సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షుడు నడిమింటి నరేష్ మాదిగ, ఉప సర్పంచులు శ్రీకాంత్, కర్ణాకర్, కళ్యాణి రాజు, నాయకులు చొల్లేటి స్వామి మాదిగ, పట్నం గణేష్ మాదిగ, ఇంజ స్టీవెన్ మాదిగ, అంబేద్కర్ మాదిగ, భూపాల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ పోలీసులు ఎఫ్‌బీఐగా నటిస్తున్నారు.. ఈ ఆదేశాలు ఎవరిచ్చారు?

ఆంధ్రప్రదేశ్ పోలీసులు అమెరికాకు చెందిన ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) అధికారులమంటూ నటిస్తున్నారని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ సంచలన ఆరోపణలు చేశారు. సోషల్ మీడియా పోస్టులను తొలగించేందుకు రాష్ట్ర పోలీసులు ఇలాంటి చర్యలకు పాల్పడటం దారుణమని, ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో జరుగుతున్న ప్రభుత్వ స్పాన్సర్డ్ మోసమని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు బుధవారం ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. "చంద్రబాబు గారి రెడ్ బుక్ పాలన ఇప్పుడు ప్రపంచస్థాయికి చేరింది. ఇప్పుడు ఏపీ పోలీసులు ఎఫ్‌బీఐగా నటిస్తున్నారు! ఇది నకిలీ గుర్తింపు, కానీ ప్రజాస్వామ్యానికి నిజమైన ముప్పు" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. "చంద్రబాబు గారూ, ఇది పోలీసింగా? లేక రాజకీయ వేధింపుల కోసం చేస్తున్న ప్రభుత్వ ప్రాయోజిత మోసమా? ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న పోస్టులను తొలగించేందుకు ఏపీ పోలీసులే తమ అధికారిక ఈమెయిల్ నుంచి 'ఎక్స్'కు అభ్యర్థన పంపారని, కానీ అభ్యర్థన పంపిన సంస్థ పేరుగా 'ఎఫ్‌బీఐ'ని పేర్కొన్నారని 'ఎక్స్' సంస్థే ధ్రువీకరించింది. ఈ ఆదేశాలు ఎవరు ఇచ్చారు? ఎఫ్‌బీఐ పేరును ఎందుకు దుర్వినియోగం చేశారు?" అంటూ జగన్ ప్రశ్నల వర్షం కురిపించారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీల వైఫల్యం, డీఎస్సీ స్కామ్, అమరావతి దోపిడీ, రాష్ట్ర అప్పులు వంటి అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులను అణచివేయడానికే ఈ కుట్ర చేశారా? అని ఆయన నిలదీశారు. పోలీసు యూనిఫాం చట్టాన్ని రక్షించడానికి ఉద్దేశించిందని, రాజకీయ సెన్సార్‌షిప్ కోసం కాదని హితవు పలికారు. ఈ చర్య ద్వారా విదేశీ దర్యాప్తు సంస్థ పేరును రాజకీయాల్లోకి లాగి ఆంధ్రప్రదేశ్ పరువును తీశారని, పోలీసు వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. విమర్శకుల గొంతు నొక్కేందుకు వెచ్చిస్తున్న శక్తిని సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీల అమలుపై పెట్టాలని జగన్ సూచించారు. కరవుతో ఇబ్బంది పడుతున్న రైతులకు అండగా నిలవడం, ఉద్యోగాలు సృష్టించడం, రాష్ట్రాభివృద్ధిపై దృష్టి పెట్టడం వంటి పనులు చేయాలన్నారు. ప్రభుత్వం తన పనితీరుపై నమ్మకంతో ఉంటే, విమర్శలకు సెన్సార్‌షిప్‌తో కాకుండా పనితీరు, పారదర్శకతతో సమాధానం చెప్పాలని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు

# విమోచన పోరాటానికి ప్రతీక.. త్యాగాల చరిత్రకు సజీవ సాక్ష్యం

- నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజల సుదీర్ఘ పోరాటం
- భూమి, భుక్తి, ఆత్మగౌరవం కోసం సాగిన మహత్తర ఉద్యమం
- అమరవీరుల త్యాగాలను భావితరాలకు అందించాలి: డా. బి. రాజు

**తొలివెలుగు, రాజాపేట :** సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజని తెలుగు అధ్యాపకులు డా. బి. రాజు పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలన, వెట్టిచాకిరీ, దోపిడీ, అణచివేతలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన సుదీర్ఘ పోరాటానికి ఈ రోజు చారిత్రక మలుపుగా నిలిచిందన్నారు. హైదరాబాద్ సంస్థానంలో రైతులు, కూలీలు, పేదలు భూస్వాములు, దొరల దోపిడీకి గురయ్యారని తెలిపారు. అధిక పన్నులు, వెట్టిచాకిరీ, భూములపై పెత్తనం వంటి అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజల్లో పెరిగిన అసంతృప్తి క్రమంగా ప్రజా ఉద్యమంగా, అనంతరం సాయుధ పోరాటంగా మారిందన్నారు.

**భూమి.. భుక్తి.. ఆత్మగౌరవం కోసం పోరాటం**

తెలంగాణ సాయుధ పోరాటం కేవలం రాజకీయ స్వేచ్ఛ కోసం మాత్రమే సాగలేదని, భూమి, భుక్తి, ఆత్మగౌరవం, సమానత్వం కోసం సాగిన ప్రజా పోరాటంగా ఆయన పేర్కొన్నారు. రైతులు, కూలీలు, మహిళలు పెద్ద సంఖ్యలో ఉద్యమంలో పాల్గొని తమ హక్కుల కోసం పోరాడారని, ఈ పోరాటంలో అనేక మంది ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కాలేదని తెలిపారు. అనంతరం భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ పోలో' తర్వాత 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయిందని పేర్కొన్నారు.

**పోరాట చరిత్రను భావితరాలకు అందించాలి**

సెప్టెంబర్ 17ను స్మరించుకోవడం అంటే అమరవీరుల త్యాగాలను, ప్రజల పోరాట స్ఫూర్తిని గుర్తుచేసుకోవడమేనన్నారు. తెలంగాణ చరిత్ర కేవలం రాజులు, పాలకుల చరిత్ర కాదని, రైతులు, కూలీలు, మహిళలు, సామాన్య ప్రజల పోరాట చరిత్ర కూడా అని పేర్కొన్నారు. ఈ చారిత్రక పోరాటం, త్యాగాల గాథను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ముందుకు సాగడమే అమరవీరుల త్యాగాలకు నిజమైన నివాళి అని డా. బి. రాజు పేర్కొన్నారు. తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులందరికీ ఘన నివాళులు అర్పిస్తూ, వారి పోరాట స్ఫూర్తిని తరతరాలకు అందించాలని పిలుపునిచ్చారు.

-- డా. బి. రాజు, తెలుగు అధ్యాపకులు

# భూభారతి సేవల్లో జాప్యం.. 'మామూళ్ల'కే ప్రాధాన్యమా?

- రాజాపేటలో ఆపరేటర్ మహేష్ తీరుపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు
- ముందు వచ్చిన ఫైళ్లను పక్కన పెట్టి ఇతర ఫైళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నారంటూ ఫిర్యాదులు
- ప్రశ్నిస్తే 'రాసుకోండి.. ఏమవుతుంది' అంటూ సమాధానం ఇచ్చారన్న ఆరోపణలు
- విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రజల డిమాండ్





**తొలివెలుగు, రాజాపేట :** రైతులు, భూముల క్రయవిక్రయదారుల భూ సంబంధిత అవసరాల కోసం ఏర్పాటు చేసిన భూభారతి సేవల్లో జాప్యం జరుగుతోందని రాజాపేట మండలానికి చెందిన పలువురు రైతులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. భూముల రిజిస్ట్రేషన్, ఇతర పనుల కోసం కార్యాలయానికి వస్తున్న వారు గంటల తరబడి, కొన్ని సందర్భాల్లో రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని వాపోతున్నారు. ముఖ్యంగా కంప్యూటర్ ఆపరేటర్ మహేష్ వ్యవహారశైలిపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

**'రాసుకోండి.. ఏమవుతుంది' అంటూ..**

తమ సమస్యలను చెప్పుకునేందుకు వచ్చిన ప్రజలతో ఆపరేటర్ దురుసుగా వ్యవహరిస్తున్నారని కొందరు బాధితులు ఆరోపిస్తున్నారు. 'రాసుకుంటే రాసుకోండి.. ఏమవుతుంది.. ఇక్కడ కాకుంటే మరోచోట చేసుకుంటా' అంటూ సమాధానం ఇచ్చినట్లు వారు పేర్కొంటున్నారు. 'ఇక్కడ పనిచేయడం నాకు బొత్తిగా ఇష్టం లేదు' అంటూ చెప్పినట్లు కూడా కొందరు బాధితులు ఆరోపిస్తున్నారు.

**ముందు వచ్చిన ఫైళ్లకు బదులు.. ఇతర ఫైళ్లకు ప్రాధాన్యమా?**

రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన దరఖాస్తులను వచ్చిన క్రమంలో పరిష్కరించకుండా, ముందుగా వచ్చిన ఫైళ్లను పక్కనపెట్టి తరువాత వచ్చిన కొన్ని ఫైళ్లను ముందుకు తీసుకెళ్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో 'చేతివాటం ఉన్న ఫైళ్లకే ప్రాధాన్యం ఇస్తున్నారా?' అంటూ పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి ఎలాంటి అధికారిక నిర్ధారణ జరగలేదు.

**రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ..**

భూ రిజిస్ట్రేషన్ పనులు పూర్తవుతాయనే ఆశతో కార్యాలయానికి వస్తున్న రైతులు, ప్రజలు పలుమార్లు తిరగాల్సి వస్తోందని చెబుతున్నారు. వ్యవసాయ పనులను వదిలి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడంతో సమయం వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి రాకపోకల ఖర్చుతో పాటు పనిదినం కూడా కోల్పోవాల్సి వస్తోందని అంటున్నారు.

**జర్నలిస్టుల ప్రశ్నలకు ఆపరేటర్ సమాధానం:**

భూభారతి సేవల్లో జాప్యం, ఫైళ్ల పరిష్కారంపై వస్తున్న ఆరోపణల గురించి ఆపరేటర్ మహేష్‌ను జర్నలిస్టులు ప్రశ్నించిన సందర్భంగా, 'మీ ఇష్టం ఉన్నట్లు రాసుకోండి.. మాకేం భయం లేదు' అంటూ సమాధానం ఇచ్చినట్లు ప్రత్యక్షంగా ఉన్న వారు పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై అక్కడున్న రైతులు, ప్రజలు, స్థానిక నాయకులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం.

**'మామూళ్ల' ఆరోపణలపై విచారణ జరపాలి:**

ఫైళ్ల పరిష్కారంలో ప్రాధాన్యత క్రమం, సేవల్లో జాప్యం, సిబ్బంది వ్యవహారశైలిపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు. 'మామూళ్ల'కు ప్రాధాన్యం ఇస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో సంబంధిత రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేస్తున్నారు.

**అధికారుల ఉదాసీనతపై ప్రశ్నలు:**

భూభారతి సేవలు పారదర్శకంగా, క్రమపద్ధతిలో అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ముందుగా వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్య క్రమంలో పరిష్కరించే విధానం అమలు చేయడంతోపాటు, కార్యాలయానికి వచ్చే ప్రజలతో సిబ్బంది మర్యాదగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఫిర్యాదులపై అధికారులు స్పందించకపోతే సమస్యలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# భారతి రెడ్డిపై పోస్ట్ పెడితే మా కార్యకర్తనే జైలుకు పంపా: మంత్రి నారా లోకేశ్



రాజకీయాల్లో మహిళల వ్యక్తిగత ప్రతిష్ఠను కించపరిచే చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని, ఆ బాధ ఎలా ఉంటుందో తాను ప్రత్యక్షంగా చూశానని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఒక మహిళగా తన తల్లి భువనేశ్వరి అసెంబ్లీలో అవమానానికి గురైనప్పుడు ఎంతటి వేదన అనుభవించారో తనకు తెలుసని, అలాంటి పరిస్థితి మరే మహిళకూ రాకూడదనేదే తన లక్ష్యమని అన్నారు. వైఎస్ భారతి రెడ్డి గురించి సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టినందుకు సొంత పార్టీ కార్యకర్తనే జైలుకు పంపించానని లోకేశ్ వెల్లడించారు. రాజకీయాలు, కుటుంబాలు వేరని, తమ పార్టీ మహిళల జోలికి వస్తే మాత్రం దబిడి దిబిడేనని ప్రత్యర్థి పార్టీ నేతలను గట్టిగా హెచ్చరించారు.ఐబుధవారం నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గంలో పర్యటించిన లోకేశ్, 'కార్యకర్తే అధినేత' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన గత ప్రభుత్వంపై, వైసీపీ అధినేత నేత జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "ఒకడు బుల్లెట్ దిగిందా అంటాడు. గెలవకపోతే రాజకీయ సన్యాసం చేస్తానన్నాడు, ఏమైంది ఆ సన్యాసం? చంద్రబాబు జోలికి ఎవరు వచ్చినా మాడి మసైపోతారు. దేవుడు ఎవర్నీ వదిలిపెట్టడు," అంటూ పరోక్షంగా స్థానిక నేతలపై విమర్శలు గుప్పించారు.

**జగన్‌కు డీఎస్సీపై చర్చకు సవాల్**

గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం డ్రామా కంపెనీ నడిపిందని లోకేశ్ ధ్వజమెత్తారు. "కోడికత్తి, గులకరాయి వంటి డ్రామాలను ప్రజలెవరూ మర్చిపోలేదు. ఒక ముఖ్యమంత్రికి డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలియకపోవడం ఆశ్చర్యం కలిగించింది. బహుశా వాళ్ల దృష్టిలో డీఎస్సీ అంటే డ్రగ్స్, శాండ్, చీప్ లిక్కర్ కావచ్చు. ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయని వాళ్లు, మేము అధికారంలోకి రాగానే 16,000 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహిస్తే విమర్శిస్తున్నారు. దమ్ముంటే డీఎస్సీపై చర్చకు రా.. టైమ్, డేట్, లొకేషన్ నువ్వే ఫిక్స్ చెయ్," అంటూ జగన్‌కు సవాల్ విసిరారు. సొంత బాబాయి హత్య కేసులో ఇప్పుడు ఈడీ విచారణ ఎదుర్కొంటున్నారని, నాడు 'నారాసుర రక్త చరిత్ర' అంటూ తమపై బురద చల్లారని మండిపడ్డారు.

**మాజీ మంత్రుల అవినీతిని ఎండగట్టిన లోకేశ్**

గత ప్రభుత్వంలోని మంత్రులు అవినీతిలో కూరుకుపోయారని లోకేశ్ ఆరోపించారు. మాజీ మంత్రి శిదిరి అప్పలరాజు కొడుకు యాక్సిడెంట్ చేసి ఒక యాదవుడిని చంపి పారిపోతే, ఆ కేసులో మరొకరిని ఇరికించాలని చూశారని విమర్శించారు. అలాంటి వ్యక్తిని జగన్ పరామర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. మరో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మద్యం కుంభకోణంలో రూ.400 కోట్లు సంపాదించి, ఆ డబ్బును కోడలి ఖాతాలో వేశారని, ఇప్పుడు ఆమెను కేసులో ఇరికించారని ఆరోపించారు. బీసీ నేతలైన అమర్‌నాథ్ గౌడ్, నందం సుబ్బయ్యలను వైసీపీ నేతలే పొట్టనపెట్టుకున్నారని, ఇప్పుడు కులం ముసుగులో రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

**దొంగ కేసులన్నీ ఎత్తివేస్తాం: కార్యకర్తలకు భరోసా**

2019 నుంచి 2024 మధ్య టీడీపీ కార్యకర్తలపై గత ప్రభుత్వం బనాయించిన దొంగ కేసులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన ఎత్తివేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. ఇందుకోసం ఎంపీ బైరెడ్డి శబరి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. కేసులు ఉన్న కార్యకర్తలు వెంటనే పార్టీ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. మీరు ఇంట్లో పడుకుంటే, మీ కేసుల సంగతి మాకు ఎలా తెలుస్తుంది? మీపై ఉన్న కేసుల వివరాలను పార్టీ కేంద్ర కార్యాలయానికి తెలియజేయాలి అని స్పష్టం చేశారు. అదేవిధంగా, 2014-19 మధ్య టీడీపీ హయాంలో చేసిన పనులకు సంబంధించి ఆగిపోయిన బిల్లులను కూడా 99 శాతం క్లియర్ చేశామని, మిగిలినవి ఉంటే తెలియజేయాలని కోరారు. ఎన్నికల సమయంలో కాకుండా ఇప్పుడే ఈ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. కోవూరులో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందని లోకేశ్ అన్నారు. నియోజకవర్గంలో ఎనిమిది సార్లు గెలిచినా అన్నగారి విగ్రహం లేని లోటును వేమిరెడ్డి దంపతులు తీర్చారని అభినందించారు. కార్యకర్తే పార్టీకి అధినేత అని, వారి త్యాగాల వల్లే పార్టీ నిలబడి ఉందని కొనియాడారు. 'మై టీడీపీ' యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.




## సిప్.. రికార్డ్ హై

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10: సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్) ద్వారా పెట్టుబడులు రికార్డ్ స్థాయికి చేరాయి. గత నెల ఆగస్టులో రూ.32,297 కోట్లుగా నమోదయ్యాయి. అంతకుముందు నెల జూలైలో రూ.31, 961 కోట్లుగా ఉన్నట్టు గురువారం విడుదలైన భారతీయ మ్యూచువల్ ఫండ్ అసోసియేషన్ (యాంఫీ) గణాంకాల్లో తేలింది. ఇక నిరుడు ఆగస్టులో రూ.28,265 కోట్లుగా ఉండగా, అప్పటితో పోల్చితే ఈసారి దాదాపు 14 శాతం వృద్ధి కనిపించింది. పెట్టుబడులు ప్రారంభించండి తాజా పెరుగుదలతో ఈ ఆర్థిక సంవత్సరం (2026-27) తొలి 5 నెలల్లో (ఏప్రిల్-ఆగస్టు) దాదాపు రూ.1.6 లక్షల కోట్లకు చేరాయి. ఇదిలావుంటే ఈ ఆగస్టులో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ స్కీములు రూ.29,329 కోట్ల పెట్టుబడుల్ని ఆకర్షించాయి. ఇది గడిచిన 4 నెలల్లో అత్యధికం. స్టాక్ మార్కెట్లలో ఒడిదుడుకులున్నా.. మదుపర్లు మిడ్, స్మాల్‌క్యాప్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని ట్రేడర్లు చెప్తున్నారు. జూలైలో రూ.24,697 కోట్లుగా ఉన్నట్టు యాంఫీ వెల్లడించింది.

## కొత్త ఈ-కామర్స్ రూల్స్

**వచ్చే ఏడాది జనవరి నుంచి అమలు**



న్యూఢిల్లీ:కేంద్ర ప్రభుత్వం ఈ-కామర్స్ వినియోగదారుల రక్షణ నిబంధనలు-2020ని సవరించింది. ధరల్లో పారదర్శకత దగ్గర్నుంచి డార్క్ ప్యాటర్న్లు కట్టడిదాకా అన్ని రూల్స్‌ను కఠినతరం చేసినట్టు గురువారం వినియోగదారుల వ్యవహారాల శాఖ తెలియజేసింది. ఈ క్రమంలోనే నూతన కన్స్యూమర్ ప్రొటెక్షన్ (ఈ-కామర్స్) అమెండ్‌మెంట్ రూల్స్-2026 వచ్చే ఏడాది జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయని ఓ ప్రకటనలో తెలిపింది. నానాటికీ ఆన్‌లైన్ షాపింగ్ విస్తృతమవుతున్న నేపథ్యంలో అమాయక కస్టమర్లను కేటుగాళ్లు నిండా ముంచుతున్న విషయం తెలిసిందే. అధిక ధరలు వసూలు చేయడం, నాసిరకం వస్తూత్పత్తులను అంటగట్టడం, ఒకటి చూపించి మరొకటి పంపడం, రిటర్న్-రిఫండ్‌కు ఇబ్బందులు పెట్టడం వంటివి తరచూ చూస్తూనే ఉన్నాం. దీంతోనే వినియోగదారుల రక్షణార్థం కొత్త రూల్స్‌ను తెచ్చామని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి.

## టాటా పంచ్ మరింత ప్రియం.. రూ 20 వేల వరకు రేటు పెంచిన సంస్థ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఈవీ మాడళ్లలో ఒకటైన పంచ్ ఈవీ ధరను మరోసారి పెంచింది టాటా. ఈ మాడల్ ధరను రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు సవరిస్తున్నట్టు తాజాగా ప్రకటించింది. దీంతో ఈ కారు ధర రూ.9.79 లక్షల నుంచి రూ.12.99 లక్షల మధ్యలోకి చేరుకున్నది. ఈ ఏడాది ఫిబ్రవరిలో మార్కెట్లోకి విడుదల చేసినప్పుడు ఈ కారు ధర రూ.9.69 లక్షలుగా ఉండేది. వీటిలో 30 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన మాడల్ ధరను రూ.10 వేలు పెంచిన సంస్థ.. 40 కిలోవాట్ల బ్యాటరీ మాడల్‌ను రూ.20 వేలు సవరించింది. సింగిల్‌చార్జింగ్‌తో 30 కిలోవాట్ల బ్యాటరీ మాడల్ 375 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనుండగా, 40 కిలోవాట్ల బ్యాటరీ మాడల్ 468 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఎక్స్‌యూవీ 3ఎక్స్‌వో ఈవీ, సిట్రాయిన్ ఈసీ3, ఎంజీ కామెట్ ఈవీ, విండ్సర్ ఈవీలకు పంచ్ గట్టి పోటీనివ్వనున్నది.




# దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి లక్షల కోట్ల పెట్టుబడులు వెనక్కి

**ఇప్పటిదాకా రూ.2.80 లక్షల కోట్లు ఉపసంహరణ**



న్యూఢిల్లీ, దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐలు) తమ పెట్టుబడులను పెద్ద ఎత్తున వెనుకకు తీసుకుంటున్నారు. ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా దాదాపు రూ.2.80 లక్షల కోట్ల పెట్టుబడులను ఎఫ్ఐఐలు ఉపసంహరించుకున్నారు. గత ఏడాది రూ.2.39 లక్షల కోట్లు వెనక్కి తీసుకోగా.. 2024లో రూ.1.28 లక్షల కోట్లు తరలిపోయాయి. అయితే 2025లో సుమారు రూ.74,000 కోట్లు, 2024లో దాదాపు రూ.1.21 లక్షల కోట్ల పెట్టుబడులనూ తీసుకొచ్చారు. దీంతో నిరుడు రూ.1.65 లక్షల కోట్లు, అంతకుముందు ఏడాది రూ.7,000 కోట్లు పడిపోయినెట్టైంది. ఈ ఏడాది ఇది ఏకంగా రూ.2.33 లక్షల కోట్లుగా ఉండటం గమనార్హం. రూ.47,000 తిరిగి తెచ్చారు మరి.

**ఐపీవోలపై ఆసక్తి**

స్టాక్ మార్కెట్లలో ఇప్పటికే నమోదైన సంస్థల్లో నుంచి పెట్టుబడులను లాగేసుకునే పనిలోపడ్డ ఎఫ్ఐఐలు.. కొత్తగా నమోదవుతున్న కంపెనీలపట్ల మాత్రం ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటిదాకా ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ల (ఐపీవో)లో రూ.47,000 కోట్ల పెట్టుబడులను పెట్టడం ఇందుకు నిదర్శనం. నూతన రంగాల్లోకి ప్రవేశించాలన్న కోరికతోపాటు, షేర్ల ధరలు తక్కువగా ఉండటంతో మెజారిటీ ఎఫ్ఐఐలు ఇప్పుడు పాత షేర్లను అమ్ముకుని కొత్త షేర్లను చౌకగా దక్కించుకోవడంపైనే దృష్టి సారిస్తున్నారు. ప్రస్తుత ప్రతికూల పరిస్థితులకు మార్కెట్ లిస్టెడ్ షేర్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతుండటం, అమ్మకాల ఒత్తిడికి గురవుతుండటం.. ఇన్వెస్టర్లకు నష్టాలను మిగులుస్తున్నాయి. దీంతోనే నయా కంపెనీలపై ఆసక్తి కనబరుస్తున్నారని మార్కెట్ నిపుణులు ప్రస్తుత ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు.

**వైవిధ్యం చూపుతూ..**

ఎఫ్ఐఐలు భారతీయ స్టాక్ మార్కెట్లలో బ్యాంకింగ్, ఐటీ సర్వీసెస్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ షేర్లలో భారీగా పెట్టుబడులు పెట్టారు. అయితే ఇప్పుడు ఈ రంగాల్లో వృద్ధి పరిమితంగానే తయారైంది. దీంతో ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్, కన్స్యూమర్ టెక్నాలజీ, రెన్యువబుల్స్, క్యాపిటల్ మార్కెట్ వ్యాపారాల్లో పెట్టుబడులపై దృష్టిసారిస్తున్నారు. అందుకే ఈ రంగాలకు చెందిన సంస్థలు ఐపీవోలకు వచ్చినప్పుడు భారీగా షేర్ల కొనుగోలుకు దిగుతున్నారని ఎక్స్‌పర్ట్స్ చెప్తున్న మాట. ఇక త్వరలో జియో ప్లాట్‌ఫామ్స్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ), ఫోన్‌పే, ఎస్బీఐ ఫండ్స్ మేనేజ్‌మెంట్ పబ్లిక్ ఇష్యూలు రాబోతున్నాయి. దీంతో మార్కెట్ చూపంతా వీటిపైనే ఉన్నదిప్పుడు. ఈ ఏడాది జనవరి-ఆగస్టు మధ్య ఆర్థిక సేవల రంగం నుంచి లక్ష కోట్లు దాటిన ఎఫ్ఐఐలు ఉపసంహరించుకున్న పెట్టుబడుల విలువ. ఆటో, చమురు-గ్యాస్, ఎఫ్ఎంసీజీ, టెలికాం, ఐటీ రంగాల నుంచి రూ.25,000 కోట్ల చొప్పున తరలిపోయిన పెట్టుబడులు.

# భారత రోడ్లపై పుతిన్ కారు.. ప్రత్యేకతలు ఇవే!

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్ పర్యటన మరోసారి ఆయన ప్రత్యేక భద్రతా ఏర్పాట్లపై ఆసక్తిని పెంచింది. 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు న్యూఢిల్లీకి చేరుకున్న పుతిన్ వెంట భారీ భద్రతా కాన్వాయ్ కూడా వచ్చింది. ఆయన ప్రయాణించే ప్రత్యేక అధ్యక్ష విమానంతో పాటు, అత్యంత భద్రతతో కూడిన ఆరస్ సెనాట్ (గాబటీబం ౫వఅఫ్) లిమోసిన్ కూడా విదేశీ పర్యటనలకు తరలించడం రష్యా అధ్యక్షుడి భద్రతా వ్యవస్థలో కీలక భాగంగా మారింది. ప్రపంచ దేశాల అధినేతలు విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు స్థానికంగా ఏర్పాటు చేసిన అధికారిక వాహనాలను ఉపయోగించడం సాధారణం. అయితే పుతిన్ మాత్రం విదేశీ పర్యటనల్లోనూ తన కోసం ప్రత్యేకంగా తయారు చేసిన ఆరస్ సెనాట్ వాహనాన్నే వినియోగిస్తారు. అత్యాధునిక రక్షణ వ్యవస్థలతో కూడిన ఈ లిమోసిన్‌ను అందుకే 'ఫోర్ట్రెస్ ఆన్ వీల్స్'గా అభివర్ణిస్తుంటారు. పుతిన్ కాన్వాయ్‌లో సాధారణంగా భారీ సంఖ్యలో వాహనాలు ఉంటాయి.




విదేశీ పర్యటనల సమయంలో మాత్రం ఆయన ప్రయాణించే ఆరస్ సెనాట్‌కు అత్యంత ప్రాధాన్యం ఉంటుంది. బుల్లెట్ ప్రూఫ్, పేలుళ్లను తట్టుకునే సామర్థ్యం వంటి రక్షణ వ్యవస్థలతో ఈ కారును రూపొందించినట్లు తెలుస్తోంది. ఆరస్ సెనాట్‌ను రష్యాకు చెందిన ఆరస్ మోటార్స్ అభివృద్ధి చేసింది. రష్యన్ స్టేట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నామి, సోలర్స్ జేఎస్సీ, యూఏఈకి చెందిన తవాజున్ హోల్డింగ్ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంది. రష్యా ప్రభుత్వం దేశీయంగా అత్యాధునిక లగ్జరీ, రక్షణ వాహనాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో చేపట్టిన 'కోర్టెజ్' ప్రాజెక్టులో భాగంగా సెనాట్ రూపొందింది. 2018లో ఈ మోడల్‌ను పరిచయం చేశారు. దీని డిజైన్‌కు సోవియట్ కాలం నాటి ౫ూ-110 లిమోసిన్ నుంచి స్ఫూర్తి పొందినట్లు చెబుతారు. పుతిన్ ఉపయోగించే ఆరస్ సెనాట్‌లో 4.4 లీటర్ ట్విన్ టర్బోచార్జ్ ఎ8 ఇంజిన్, హైబ్రిడ్ వ్యవస్థతో కలిపి పనిచేస్తుంది. ఇది సుమారు 598 హార్స్‌పవర్, 880 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. 9-స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌తో ఈ కారు పనిచేస్తుంది. సెనాట్ పొడవు సుమారు 5,630 మిల్లీమీటర్లు, వెడల్పు 2,000 మిల్లీమీటర్లు, ఎత్తు 1,700 మిల్లీమీటర్లుగా ఉంటుంది. గరిష్ఠంగా గంటకు 160 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగల ఈ లిమోసిన్.. 0 నుంచి 100 కిలోమీటర్ల వేగాన్ని సుమారు 9 సెకన్లలో చేరగలదని సమాచారం.

# ఏఐరేసులో భారత్.. పెట్టుబడుల్లో భారీ వృద్ధి!

భారతదేశంలో ఏఐ వినియోగం రోజురోజుకు పెరుగుతున్న తరుణంలో.. పలు కంపెనీలు ఈ రంగంలో భారీ పెట్టుబడులు పెడుతున్నాయి. సర్వీస్‌నౌ విడుదల చేసిన ఎంటర్‌ప్రైజ్ ఏఐ మెచ్యూరిటీ ఇండెక్స్ 2026 ప్రకారం.. దేశీయ సంస్థల్లో ౫ా×పై పెట్టుబడులు ఒక్క సంవత్సరంలోనే 119 శాతం పెరిగాయని తెలుస్తోంది.

**2027 నాటికి 21.3 శాతం!**

ప్రస్తుతం ఇండియన్ కంపెనీలు తమ ఐటీ బడ్జెట్‌లో సగటున 16.6 శాతం ఏఐ కోసం ఖర్చు చేస్తున్నాయి. 2027 నాటికి ఇది 21.3 శాతానికి చేరుతుందని అంచనా. దీనివల్ల భారతదేశం ఏఐ రంగంలో ఎంత వేగంగా ముందుకు వెళ్తుందో అర్థమవుతుంది. ఏఐపై పెట్టుబడులు పెరుగుతున్నప్పటికీ.. దానిని సురక్షితంగా నిర్వహించడానికి అవసరమైన గవర్నెన్స్ మాత్రం ఆ స్థాయిలో లేదు. భారతదేశంలోని కేవలం 22 శాతం సంస్థలకే ఏఐ టెస్టింగ్, ఆడిటింగ్, రిస్క్ అసెస్మెంట్ వంటి విధానాలు ఉన్నాయి. 54 శాతం సంస్థలు ఏఐ ఏజెంట్‌ను ఉపయోగిస్తున్నప్పటికీ, కేవలం 11 శాతం మాత్రమే అటానమస్ వర్క్‌ఫ్లోను అమలు చేస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం ఏఐ వల్ల వచ్చే సమస్యలపై సంస్థలకు ఉన్న ఆందోళనలు. కాబట్టి ఏఐను వేగంగా ఉపయోగించడం మాత్రమే కాకుండా, దాన్ని బాధ్యతాయుతంగా నియంత్రించడం కూడా చాలా అవసరం.

**ఏఐ విజయవంతంగా పనిచేయాలంటే..**

ఏఐ విజయవంతంగా పనిచేయాలంటే మంచి డేటా, సిస్టమ్స్ అవసరం. అయితే.. భారతీయ సంస్థల్లో ఇది ఇంకా ఒక పెద్ద సవాలుగానే ఉంది. 74 శాతం కంపెనీలు.. డేటా అక్యురసీ, యాక్సెస్, మేనేజ్మెంట్ వంటి వాటిని మెరుగుపరచాల్సిన అవసరం ఉందని చెబుతున్నాయి. కాగా మరో 56 శాతం సంస్థలు




లెగసీ సిస్టమ్స్ ఇంటిగ్రేషన్ ప్రధాన సమస్యగా గుర్తించాయి. కేవలం 18 శాతం కంపెనీలు మాత్రమే విడివిడిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ ప్లాట్‌ఫామ్స్‌కు భర్తీ చేశాయి. వివిధ విభాగాల డేటా ఒకదానితో ఒకటి కనెక్ట్ కాకపోతే ఏఐకు పూర్తి సమాచారం అందదు. అందువల్ల ఏఐ అభివృద్ధితో పాటు డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కూడా బలోపేతం చేయాలి.

**ప్రభుత్వం చర్యలు**

ఏఐ విషయంలో భారత ప్రభుత్వం కూడా కొన్ని ముఖ్యమైన చర్యలు చేపడుతోంది. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటక్షన్ యాక్ట్, డీపీడీపీ రూల్స్, ఏఐ గవర్నెన్స్ గైడ్‌లైన్స్, ఇండియాఏఐ మిషన్, ఇండియాఏఐ సేఫ్టీ ఇన్‌స్టిట్యూట్ వంటి కార్యక్రమాలు ఏఐ ఇన్నోవేషన్‌తో పాటు ప్రైవసీ, సేఫ్టీ, అకౌంటబిలిటీ వంటి వాటికి ప్రాధాన్యత ఇస్తోంది. ఇదే విధంగా సంస్థలు కూడా తమ ఇంటర్నల్ గవర్నెన్స్ సిస్టంను బలపరచాలి. ముఖ్యంగా ఏఐ ఏజెంట్లకు ఎంతవరకు డేటా, సిస్టమ్స్ యాక్సెస్ ఇవ్వాలి, ఎక్కడ హ్యూమన్ సూపర్ విజన్ అవసరం అనే విషయాలను స్పష్టంగా నిర్ణయించాలి. ఏఐపై ప్రజలకు, సంస్థలకు నమ్మకం ఏర్పడాలంటే ఈ గవర్నెన్స్ చాలా కీలకం. మొత్తం మీద.. భారతదేశం ఏఐలో పెట్టుబడులు పెట్టడంలో వేగంగా ముందుకు సాగుతోంది, కానీ గవర్నెన్స్ విషయంలో ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందని తెలుస్తోంది.



# ఫుడ్ బిజినెస్‌లోకి అడుగుపెట్టిన శ్రీముఖి..

## హైదరాబాద్‌లో కొత్త రెస్టారెంట్ ప్రారంభం

టాలీవుడ్ ప్రముఖ యాంకర్, నటి శ్రీముఖి ఫుడ్ బిజినెస్‌లోకి అడుగుపెట్టింది. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఉన్న క్యాపిటల్ పార్క్‌లో తన స్నేహితులు శ్రావణ్, ఆనంద్, రవిలతో కలిసి 'ఫుర్సత్ అనే రెస్టారెంట్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా శ్రీముఖి మాట్లాడుతూ.. తనకు భోజనం అంటే చాలా ఇష్టమని, ముఖ్యంగా బిర్యానీ, చికెన్ కర్రీలతో పాటు వెజిటేరియన్ వంటకాలను కూడా ఆస్వాదిస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వచ్చి ప్రశాంతంగా గడిపేలా, ఒక మంచి అనుభూతిని అందించేలా ఫుర్సత్‌ను తీర్చిదిద్దినట్లు ఆమె వివరించారు.ఈ రెస్టారెంట్‌లో సుమారు 300 మంది కూర్చునే సదుపాయంతో పాటు ప్రత్యేకమైన బ్యాంక్వెట్ హాల్స్ కూడా ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. నల్లి గోష్ట్ బిర్యానీ వంటి ప్రత్యేక వంటకాలు ఇక్కడ ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని, సరసమైన ధరలకే నాణ్యమైన ఆహారాన్ని అందించడమే తమ లక్ష్యమని శ్రీముఖి పేర్కొన్నారు. భాగస్వాములు శ్రావణ్, ఆనంద్, రవి మాట్లాడుతూ.. రుచి, సేవలలో ఎక్కడా రాజీ పడకుండా సంప్రదాయ, ఆధునిక వంటకాల కలయికతో మెనూని రూపొందించామని చెప్పారు. కార్పొరేట్ సమావేశాలకు, కుటుంబ వేడుకలకు ఫుర్సత్ ఒక ఉత్తమ గమ్యస్థానంగా మారుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. వినూత్నమైన డైనింగ్ కాన్సెప్ట్‌తో ప్రారంభమైన ఈ రెస్టారెంట్, శ్రీముఖి భాగస్వామ్యంతో హైదరాబాద్ ఆహార ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది.



# ముందు అనుకున్నారు.. ఫైనల్‌గా ఫిక్స్ చేశారా?

రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న సినిమా 'పెద్ది'.. మరో నెల రోజుల్లో థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే షూటింగ్ నడుస్తుండటంతో వాయిదా పడే అవకాశాలు ఉన్నాయని రూమర్స్ వస్తున్నాయి. మరోవైపు చరణ్ పుట్టినరోజున ఓవర్సీస్ బుకింగ్స్ ఓపెన్ అవుతాయని అధికారికంగా ప్రకటించడంతో వాయిదా లాంటిది లేదని పరోక్షంగా క్లారిటీ ఇచ్చినట్లయింది. అయితే ఈ మూవీలోని ఐటమ్ సాంగ్ ఎవరు చేస్తారా అనే ప్రశ్న కూడా ఇంకా అలానే మిగిలిపోయింది. ఫైనల్‌గా దానికి సమాధానం దొరికేసినట్లు కనిపిస్తోంది. గతంలో 'పెద్ది' ఐటమ్ కోసం పూజా హెగ్డే, ఆయేషా ఖాన్, మృణాల్ ఠాకుర్.. ఇలా చాలా పేర్లు వినిపించాయి. కానీ పాట షూటింగ్ ఇంకా బ్యాలెన్స్ ఉండేసరికి ఎవరిని తీసుకున్నారనే విషయం బయటకు రాలేదు. చివరకు ఇప్పుడు ముందు అనుకున్న వాళ్లలో మృణాల్ ఠాకుర్‌ని ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. వచ్చే నెలలో ఈమె హీరోయిన్‌గా చేసిన 'డకాయిట్' రిలీజ్ కానుంది. దీని ప్రమోషన్స్‌లో పాల్గొనేందుకు ప్లస్ 'పెద్ది' సాంగ్ చేసేందుకుగానూ రాబోయే కొన్నిరోజులు ఈమె హైదరాబాద్‌లోనే ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ ఐటమ్ పాటలో చరణ్-మృణాల్‌తో పాటు జాన్వీ కపూర్ కూడా కాసేపు కనిపిస్తుందని అంటున్నారు. బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ విలేజ్ డ్రామాగా తెరకెక్కించారు. కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్, జగపతిబాబు తదితరులు కీలక పాత్రలు చేశారు. ఏఆర్ రెహమాన్ సంగీతమందించాడు. ఇప్పటికే రెండు పాటలు రిలీజ్ కాగా రెండూ సూపర్ హిట్ అయ్యాయి.



# ధనుష్‌కి జోడీగా రుక్మిణి..

తక్కువ టైంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్. సొంత భాషలో హిట్స్ ఉన్నప్పటికీ తెలుగు, తమిళంలో చేసిన చిత్రాలన్నీ డిజాస్టర్స్ అయ్యాయి. ప్రస్తుతం ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీలో హీరోయిన్‌గా చేస్తోంది. అయితే తమిళంలో చేసిన మూవీస్ ఫ్లాప్ అయినప్పటికీ.. ఇప్పుడు రుక్మిణి మరో అవకాశం దక్కించుకున్నట్లు తెలుస్తోంది. వరుస సినిమాలతో అలరిస్తున్న తమిళ హీరో ధనుష్.. ప్రస్తుతం విఘ్నేశ్ రాజా దర్శకత్వంలో 'కర' మూవీ చేశాడు. మమిత బైజు హీరోయిన్. వచ్చే నెల 30న థియేటర్లలోకి రానుంది. మరోవైపు 'అమరన్' తీసిన రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలోనూ ధనుష్ ఓ సినిమా చేస్తున్నాడు. డీ55 పేరుతో రూపొందుతున్న ఈ చిత్రంలో సాయిపల్లవి, శ్రీలీల హీరోయిన్స్. సాయి అభయంకర్ సంగీతాన్ని అందిస్తున్నాడు. దీని తర్వాత ధనుష్ మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 'లబ్బర్ పందు' ఫేమ్ తమిళసన్ పచ్చముత్తు దర్శకత్వం వహించనున్నట్లు టాక్. ఇందులోనే దక్షిణాది క్రేజీ హీరోయిన్ రుక్మిణి వసంత్.. ధనుష్ సరసన నటించనుందట. ఇదే నిజమైతే వీళ్లిద్దరి కాంబోలో రూపొందే తొలి చిత్రం ఇదే అవుతుంది. ఈ ?ప్రాజెక్టుకి అనిరుధ్ సంగీంతమందించనున్నాడట. ఇందులో ప్రతినాయకుడిగా విజయ్ కుమార్ నటిస్తారని సమాచారం. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశం ఉంది.

# విజయ్ సేతుపతికి జోడీగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్!

చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు నటుడు విజయ్ సేతుపతి. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఎడాపెడా చిత్రాలు చేస్తున్నాడు. తెలుగులో పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఓ మూవీ చేస్తున్నాడు. ప్రస్తుతం వెట్రిమారన్ డైరెక్షన్‌లో శింబు హీరోగా నటిస్తున్న అరసన్ చిత్రంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాడు. అలాగే మరికొన్ని సినిమాల్లోనూ యాక్ట్ చేస్తున్న ఈయన తాజాగా మరో కొత్త చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. బాలీవుడ్ బ్యూటీ విడాముయుర్చి ఫేమ్ మగిళ్ తిరుమేణి దర్శకత్వంలో సినిమా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ప్రతినాయకుడిగా నటించనున్నట్లు భోగట్టా! ఇకపోతే ఇందులో విజయ్ సేతుపతికి జంటగా బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్‌ను నటింపజేసే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ ఆఫర్‌కుగానీ ఆమె ఒప్పుకుంటే కోలీవుడ్‌లో మరో క్రేజీ కాంబో షురూ అయినట్లే! మరి ఇదెంతవరకు నిజమన్నది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చేవరకు ఆగాల్సిందే!





# 'స్పిరిట్' భామని రంగంలోకి దించుతున్న నాని?

టాలీవుడ్‌లో మినిమం గ్యారంటీ హీరోగా పేరు తెచ్చుకున్న నాని.. ప్రస్తుతం 'ప్యారడైజ్'తో బిజీగా ఉన్నాడు. మరోవైపు 'ఓజీ' సుజీత్ దర్శకత్వంలో త్వరలో ఓ మూవీని ప్రారంభించబోతున్నాడు. ఇవి కాకుండా మరికొన్ని లైన్‌లో ఉన్నాయి. ఇలా కెరీర్ పరంగా మంచి ఫామ్‌లో ఉన్న నాని.. ఇప్పుడు ఓ బోల్ బ్యూటీతో స్క్రీన్ షేర్ చేసుకునేందుకు సిద్ధమయ్యాడట. పలు హిందీ చిత్రాల్లో నటించిన తృప్తి దిమ్రికి.. సందీప్ రెడ్డి వంగా తీసిన 'యానిమల్' మూవీ ఓవర్‌నైట్ స్టార్‌డమ్ తెచ్చిపెట్టింది. బాలీవుడ్‌లో వరస అవకాశాలు అందుకుంటూ బిజీ అయిపోయింది. ప్రస్తుతం తనకు లైఫ్ ఇచ్చిన సందీప్ వంగా తీస్తున్న 'స్పిరిట్'లో ప్రభాస్‌కి జోడీగా చేస్తోంది. మరి మెయిన్ లీడ్ లేదా సెకండ్ హీరోయిన్ అనేది తెలియాల్సి ఉంది. ఇదలా ఉండగానే ఇప్పుడు నాని చేయబోయే ఓ మూవీ కోసం తృప్తిని హీరోయిన్‌గా అనుకుంటున్నారట. ఒకవేళ ఇదే నిజమైతే తృప్తి.. టాలీవుడ్ ఎంట్రీ చిత్రం ఇదే కావొచ్చు. గత కొన్ని సినిమాలతో పాన్ ఇండియా మార్కెట్‌పై దృష్టి పెట్టిన నాని.. అందుకు తగ్గట్లే బాలీవుడ్‌లో మెల్లమెల్లగా గుర్తింపు తెచ్చుకునే పనిలో ఉన్నాడు. ప్రస్తుతం చేస్తున్న 'ప్యారడైజ్'లోనూ ఓ కీలక పాత్ర కోసం రాఘవ్ జ్యూయెల్ అనే నటుడితో కలిసి పనిచేస్తున్నాడు. ఇప్పుడు తృప్తి పేరు వినిపిస్తుంది. చూడాలి మరి ఇందులో ఎంత నిజముందో?



Printed, Published And Owned by **YAMJALA PRAVEEN**, Printed at **SRI VENKATESWARA PRINTING SOLUTIONS** 11-1/B/42, BPM Green Lands Colony, Shabari Gardens Back, Parvathapur, Medipally Mandal, Peerzadiguda, GHMC, Medchal Malkajgiri, Telangana - 500098.
Published from 4-33, Near Hanuman Temple, Allapur Village, Choutuppal Mandal, Yadadri Bhuvanagiri, Telangana - 508252. **Editor : YAMJALA PRAVEEN, PRGI No: TGTEL/26/A6221,** Ph. No: 9491134365. Email id: praveenyamjala1@gmail.com, Website: www.tholivelugu.com